

5వ పేజీలో...

## మూసీ ప్రాజెక్టు ప్రక్షాళన స్వాగతిస్తున్నా


వాజ్‌పాయ్ హయాంలోనే నదుల ప్రక్షాళనకు అడుగు పడింది

గత ప్రభుత్వాలు కేవలం మాటలనే పరిమితం

ప్రజాసమస్యలపై ప్రతి పక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

శాసనమండలి చైర్మన్ గుత్తా


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 19, అక్టోబర్ 2024 16 పేజీలు




# నిబంధనలకు నీళ్లు

## రెచ్చిపోతున్న కెమికల్ మాఫియా

2లో..

కాలుష్యం కోరల్లో పల్లెలు

ఎటు చూసినా ఫార్మా వ్యర్థాలే

బుసలు కొడుతున్న విషజ్వరాలు

అంతు చిక్కని వ్యాధులతో ఆందోళన

గాలిలో దీపంలో ప్రజారోగ్యం

నోరు మెదపని అధికార యంత్రాంగం

భువనగిరి, ప్రభాతవార్త : ఫార్మా కంపెనీలు ప్రజలపై విషం చిమ్ముతున్నాయి. అర్ధరాత్రి దొంగ చాటున ఇష్టానుసారం నాలాలు, బహిరంగ ప్రదేశాల్లో ప్రమాదకరమైన వ్యర్థాలు పారబోస్తున్నారు. అడ్డు వచ్చిన వారి ప్రాణాలు తీయించడానికి సైతం వెనకాడని మాఫియాను ఇందుకోసం ఎంచుకుంటున్నారు. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో జిల్లా పరిధిలోని పోచంపల్లి, చౌటుప్పల్, బీ.బీ నగర్ వంటి ప్రాంతాలను ఎంచుకుని కెమికల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయించేందుకు బడా పారిశ్రామిక వేత్తలు మొగ్గ చూపుతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలకు పూర్తిగా తూట్లు పొడుస్తూ చట్టంలోని నిబంధనలను అడ్డం పెట్టుకుని కెమికల్ ఫ్యాక్టరీలు, యజమానులు ఫ్యాక్టరీల నుంచి వదిలే వ్యర్థ పదార్థాలను బహిరంగ ప్రదేశాలలో వదిలి వేస్తున్నారు. ప్రధానంగా చౌటుప్పల్ భుధాన్‌పోచంపల్లి,

2లో..



గతి తప్పిన అధికారులకు... చెరసాలే గతి...

# అధికారులు.. బహుపరాక్

పాలకుల అండ....అధికారులకు గుదిబండ...

తహసిల్దార్ జయశ్రీ అరెస్టు.....మార్పేనా అధికారుల పనితీరు...?

ప్రభుత్వ శాఖల్లో....ప్రజల్లో...చర్చ

పాలకపక్షం....ప్రతిపక్షం...కాదు...

పారదర్శకత ఎక్కడ...?

అధికారుల కొంపముంచుతున్న అతి ఉత్సాహం

గాడి తప్పుతున్న యంత్రాంగానికి రాజకీయ వత్తిడిలే కారణమా...?

హుజుర్‌నగర్(గరిడేపల్లి), ప్రభాతవార్త

అధికారులు...ప్రభుత్వ సిబ్బంది.... జర జాగ్రత్త... సుమా..!.రాజకీయ అండతో..ప్రజాప్రతినిధుల అభిమానాన్ని చూరగొని అధికార పదవులు పొందిన అధికారులకు ఇటీవల అరెస్టయిన తహసిల్దార్ జయశ్రీ ఘటన చెంపపెట్టుగా నిలిచిందనటంలో సందేహంలేదు... మరి... ఉమ్మడి నల్గొండ జిల్లాలో తహసిల్దార్ జయశ్రీ కేసు సంచలనం సృష్టించిన విషయం అందరికి విదితమే..ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కొంతమంది అధికారుల అతి ఉత్సాహం...వారి ఉద్యోగం మనుగడనే ప్రశ్నించే విధంగా తయారవుతుంది.. నేటి సమకాలిక రాజకీయాల్లో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు,సిబ్బంది తాము కోరుకున్న చోట పనిచేసేందుకు రాజకీయ పార్టీలను, పదవిలో ఉన్న పాలకుల చుట్టు ప్రదక్షణలు చేసి ప్రసన్నం చేసుకుంటున్న విషయం



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నా రు. శుక్రవారం పెన్‌పహాడ్ మండలం అనాజీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

16లో...

# బ్లాస్టింగ్‌లపై.. చర్యలేవీ..?



స్పందించని పోలీస్, రెవెన్యూ శాఖలు

పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు

చింతపల్లి,ప్రభాతవార్త:

2లో..

# అధికారులు.....బహు పరాక్....

(మొదటి పేజీ తరువాయి..)

బహిరంగ రహస్యమే..కదా...కోరుకున్న చోట బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆ...కొంతమంది అధికారులు, సిబ్బంది పారదర్శకతను....నిబంధనలను పక్కకు పెట్టి పాలకపక్షం ఏం చెబితే అది చేసుకుంటు పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి... పాలకపక్షం...ప్రతిపక్షం..కాదు అసలు పారదర్శకతనే మరిచి కొంతమంది అధికారుల పనితీరు సామాన్యులకు సంకటంగా మారింనటంలో అతియోశక్తి లేదేమో...అధికారులు అందరు కాకపోయినప్పటికి....చాలా మంది అధికారులు మాత్రం చేయి తడపందే...పనులు చేయరు అనే విషయంపై ప్రజలు బహిరంగ చర్చే చేస్తున్నారు. పాలకపక్షానికి అనుకూలంగా అధికారులు పనిచేయడం...లాలూచి పడటంలాంటివి గత ప్రభుత్వంలో శృతి మించాయన్న ఆరోపణలున్నాయి.గతంలో అధికారులు ప్రభుత్వ పెద్దలు చెప్పినా...పారదర్శకతతో పనిచేశారు...తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం కొంతమంది అధికారుల పనితీరులో పాలకపక్ష ముద్ర కాస్త గట్టిగానే కనిపించాయన్న ఆరోపణలను ప్రతిపక్షాలు గొంతెత్తిన విషయం తెలిసిందే. అనంతరం జరిగిన ఎన్నికల్లో అధికారం మారటంతో అధికారులకు అసలు తలనొప్పి మొదలైంది. గత ప్రభుత్వంలోని పాలకుల అండతో అత్యుత్సాహం ప్రదర్శించిన కొంతమంది అధికారులు నేడు ప్రాదాన్యతలేని పోస్టులలో ఉండగా, మరికొంతమంది ఎలాంటి పోస్టులు లేకుండా ఉన్నారు. ఈక్రమంలో పాలకపక్షం అండతో అవకతవకలకు పాల్పడిన అధికారులు కొంతమంది నేడు అనేక ఇబ్బందులు పడుతున్నారనేది వాస్తవం.పాలకపక్షాలను, రాజకీయ జోక్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిబంధనలకు తూట్లు పొడిచి అవకతవకలకు, అవినీతికి పాల్పడితే ఏం జరగుతుందో ఇటివల అరెస్టు అయిన తహసిల్దార్ కేసు ఉదాహరణగా నిలుస్తుంది. అవకతవకలు చేసినట్లుగా అడ్డంగా దొరికిన సదరు తహసిల్దార్‌కు గత పాలకపక్షం, పాలకులు ఎవరు అండగా నిలిచిన దాఖలాలు లేవు. చివరికి మండలస్థాయి జ్యుడిషయల్ అధికారి చెరసాలకు వెళ్లాల్సి వచ్చింది. పాలకపక్షం అండతో, పాలకుల జోక్యంతో తప్పులు చేసే అధికారులకు తహసిల్దార్ జయశ్రీ ఘటన ఒక గుణపాఠంగా నిలుస్తుందనటంలో అనుమానం లేదు. ఎందుకంటే తహసిల్దార్ అరెస్టు ఒక్క రెవిన్యూ శాఖలోనే కాదు, ఇతర అన్ని ప్రభుత్వ శాఖలలో సంచలనం సృష్టించడమే కాకుండ ఈప్రాంత అధికార వర్గాలను ఆలోచనలో పడేసింది.పోలీసుల విచారణలో కూడా పాలకపక్షం, రాజకీయ వత్తిడి, ప్రభుత్వ పెద్దల ఆదేశాలే నేటి తన పరిస్థితికి కారణమని చెప్పినట్లు సమాచారం.ప్రధానంగా ప్రజలకు చేరువుగా ఉండే రెవిన్యూ,పోలీస్ శాఖలోనే ఎక్కువగా రాజకీయ జోక్యం ఉంటుందని, ఇతర శాఖలలో ఉన్నప్పటికి అది కనిపించదనే విషయాన్ని అధికార వర్గాలే పేర్కొనటం గమనార్హం. గతంలో లాగానే ప్రస్తుతం అధికారపార్టీ నాయకులు కొంతమంది ఇటివల కోదాడు,హుజుర్‌నగర్ నియోజకవర్గంలో అనుకూలమైన అధికారలకోసం ప్రయత్నం చేయగా మంత్రి ఉత్తమ్ అధికారుల బదిలీల విషయంలో నాయకులు ఎవరు జోక్యం చేసుకోవద్దని, వచ్చిన అధికారులతో నాయకులు పనిచేయించుకోవాలని కాస్త గట్టిగానే సూచించినట్లు సమాచారం.

ఏది ఏమైనప్పటికి ప్రభుత్వ శాఖలలో పనిచేసే అధికారులు పనితీరు ఇప్పటికైనా మార్చుకుంటారా...? లేదా పాలకపక్షం.... ప్రతిపక్షం అంటు...తమకి రాజకీయ అండ,పలుకుబడి ఉందటు చేతులు కాల్చుకుంటారా....అనేది వేచి చూడాల్సిందే మరి.....!

# రైతుబంధు కేసులో....

## పోలీసుల విచారణలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడి....?

## - ముగిసిన విచారణ...సబ్‌జైల్‌కు తరలింపు

హుజుర్‌నగర్‌లో ఇటివల రైతుబంధు నిధుల స్వాహా కేసులో పోలీసుల విచారణలో పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈకేసులో తహసిల్దార్ జయశ్రీ, ధరణీ ఆపరేటర్ జగదీశ్ అరెస్టయిన విషయం విదితమే. వీరిద్దరని మూడురోజుల పాటు పోలీసులు కస్టడీకి కోరగా కోర్టు అనుమతించింది. దీంతో గత మూడురోజులుగా పోలీసుల విచారణలో అనేక విషయాలపై వాస్తవాలను రాబట్టినట్లు తెలిసింది. తహసిల్దార్ జయశ్రీ గతంలో గరిడేపల్లి,హుజుర్‌నగర్‌లో పనిచేశారు. హుజుర్‌నగర్‌లో పనిచేసిన సమయంలో రైతుబందు నిధుల విషయంలో, ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు పట్టాలు చేసిన విషయంలో అవినీతికి పాల్పడినట్లు వెలుగుచూడటంతో ఇద్దరు కటకటాల పాలయ్యారు. ఈవిషయాలపై పోలీసులు విచారణ చేపట్టగా ఇద్దరు పలు విషయాలను ఒప్పుకున్నట్లు తెలిసింది. ఇద్దరు అధికారుల సమక్షంలో హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం. విచారణ మొత్తం వీడియో కవరేజ్ చేసినట్లు తెలిసింది. అవినీతి ఆరోపణలతో అరెస్టయిన జయశ్రీకి సంబందించిన ఆస్తుల వివరాలపై పోలీసులు ఆరా తీసినట్లు తెలిసింది.పోలీసులతో పాటు ఏసిబి అధికారులు కూడా ఆరా తీసినట్లు సమాచారం. పోలీసులు జయశ్రీ ఆస్తుల విషయంలో విచారణ చేపట్టగా ఆస్తుల విషయం అటుంచి 75లక్షలకు పైగా అప్పులు ఉన్నట్లు బయటపడటంతో పోలీసులు కంగు తిన్నట్లు తెలిసింది. తహసిల్దార్ జయశ్రీ అరెస్టు అయిన దగ్గర నుంచి హుజుర్‌నగర్, గరిడేపల్లిలోనే కాకుండ ఇతర మండలాల్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి, అవినీతికి, అక్రమాలకు పాల్పడి అధికార పార్టీ అండతో పెద్ద ఎత్తున సంపాందించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి, అయితే పోలీసుల విచారణలో జయశ్రీ కుటుంబ సభ్యులు, ఆమె భర్త కుటుంబానికి సంబంధించిన వారిపై నిఘా పెట్టగా ఎవరిపైన కూడా ఎలాంటి ఆస్తులు లేవని తేలినట్లు తెలిసింది. కోదాడు సమీపంలో ఒక ఇల్లు మాత్రమే ఉన్నట్లుగా గుర్తించారు. అయితే అవినీతికి పాల్పడిన సంపాందించిన సొమ్ము అంతా ఎటుపోయిందని పోలీసులు మల్లగుల్లాలు పడుతున్నారు. రైతుబందు సొమ్ము స్వాహా విషయంలో కూడా ధరణీ ఆపరేటర్ జగదీష్ స్వాహా చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిసింది. హుజుర్‌నగర్ పట్టణంలో ఆరు దుకాణ సముదాయాలు, సుమారు 15 వరకు వివిధ రకాల ప్లాట్లు, జర్నలిస్టులకు కెటాయించిన ప్రాంతంలో కొంతమంది బయట వ్యక్తులకు పట్టాలు చేసిన విషయాలపై అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ పెద్దల వత్తిడితో చేయాల్సివచ్చిందని పోలీసుల విచారణలో చెప్పినట్లు తెలిసింది. దీంతో పాటు గరిడేపల్లి మండలంలో కుతుబిషాపురం, గానుగబండ,అప్పన్నపేట తదితర గ్రామాల్లో సుమారు 11 ఎకరాల వరకు పట్టా మార్పిడి జరిగినట్లు విచారణలో వెల్లడించినట్లు సమాచారం. మూడు రోజుల కస్టడి పూర్తి కావటంతో తహసిల్దార్ జయశ్రీ, ఆపరేటర్ జగదీష్‌ను సబ్‌జైల్‌కు తరలించారు. ఇది ఇలా ఉండగా హుజుర్‌నగర్ పరిసర ప్రాంతాల నుంచి కొంతమంది పట్టాలు మార్పిడి చేయటంతో తమకు అన్యాయం జరిగిందంటు పోలీసులకు పిర్యాదు చేస్తున్నట్లు తెలిసింది.

# నిబంధనలకు నీళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

బీబీ నగర్, చిట్యాల మండలాల్లో ఫార్మాకంపెనీలు రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఏర్పాటు అవుతున్న ఫార్మా కంపెనీలు కాలుష్య నియంత్రణ యూనిట్లు ఏర్పాటు చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. పలితంగా పచ్చని పల్లెలన్ని నేడు కెమికల్ కంపెనీలు వదిలే కాలుష్యంతో కమ్మేస్తుంది. పోచంపల్లి మండలంలోని దూతిగూడెంలో ఫార్మా కంపెనీల ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరిపోతున్నాయి. నిబంధనలను విస్మరించడమే కాకుండా రైతుల నుంచి కొనుగోలు చేసిన భూముల్లో వందల ఫీట్ల లోతు బోరు బావులను తవ్వి రసాయన వ్యర్థ పదార్థాలను భూగర్భంలోకి వదులుతున్నారు. దీంతో కంపెనీలకు సమీపంలోని గ్రామాల ప్రజలు వ్యవసాయ సేద్యం కోసం తవ్వుకుంటున్న బోరుబావుల్లో విషతూల్యమైన నీరునే బయటకు వస్తుండడంతో సేద్యం చేసిన పంటలు ఎదుగుదల నిలిచిపోతుంది. గత్యంతరం లేక ఇక్కడి వ్యవసాయ రైతాంగం పంటలను సేద్యం చేయకలేక చెత్తులేత్తాల్సిన పరిస్థితి దాపురించింది. పోచంపల్లి మండలంలోని దోతిగూడెం, అంతమ్మగూడెం, చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం, కొయ్యలగూడెం, దర్మోజుగూడెం, లింగోజుగూడెం, అంకిరెడ్డిగూడెం, ఆరెగూడెం, సంతంగి, స్వాములవారిలింగోటం, మందుళ్లగూడెం, తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొన్ని ఫార్మా కంపెనీల నిర్వహకులు నిబంధనలకు తూట్లు పొడుస్తూ తమ జీవితాలతో చెలగాడం ఆడుతున్నారని స్థానిక ప్రజానీకం ఇటీవల స్థానిక ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్‌కు తమ గోడును లిఖితపూర్వకంగా విన్నవించుకున్నారు. దోదిగూడెం, అంతమ్మగూడెం గ్రామాల్లోని ఫార్మా కంపెనీలు నిబంధనలకు గాలికి వదిలేస్తున్న కెమికల్ ఫ్యాక్టరీలపై కొరడా జులిపించాల్సిందేనంటూ సంబంధిత అదికారులకు ఎంపీ, ఎమ్మెల్యేలు ఆదేశించడంతో ఫార్మా కంపెనీల నిర్వహకుల్లో అలజడి మొదలైంది. అక్టోబర్ 3న ట్రాన్స్‌ఫోర్ట్ కమిటీ ముందు హాజరు కావాలంటూ దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాల్లోని కొన్ని ఫార్మా కంపెనీలకు కాలుష్య నియంత్రణ మండలి ఏకంగా నోటీసులు జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. కెమికల్ కంపెనీల నుంచి విషపూరితమైన వ్యర్థాలను నేరుగా భూగర్భంలోకి వదులుతుండడంతో పాటు సమీపంలో గల కుంటల, చెరువుల్లో కెమికల్ మాఫియా, సారథ్యంలో కొనసాగే వాటర్ ట్యాంకర్ల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా వదిలేస్తున్నారు. ఫలితంగా గాలి, నీరు, నేల కలుషితంగా మారుతున్నాయి. ఇక్కడ గడ్డిమేసి నీళ్ళు తాగిన గేదెలకు గర్భం నిలువడం లేదని రైతు కుటుంబాలు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ఫార్మా కంపెనీ నిర్వహకులతో టీసీబీ అదికారులు కుమ్మక్కు అవుతున్నందునే ఫార్మా కంపెనీల ఆగడాలు పెచ్చుమీరిపోతున్నాయన్న ఆరోపణలు లేపోలేకదు. ప్రజల జీవితాలతో చెలగాడం ఆడుతున్న కెమికల్ ప్యాక్టరీల నిర్వహకులపై చర్యలు తీసుకోవాల్సిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కెమికల్ కంపెనీల నిర్వహకులతో తాము నష్టపోతున్నామని ఎవరికైనా ఫిర్యాదులు చేస్తే సంబంధిత అధికారులకు కనక వర్షం కురిపిస్తుందే తప్ప కాలుష్య సమస్య మాత్రం తీర్చిన దాఖలాలు కనుచూపు మేర కనిపించడం లేదు. కాలుష్యం కోరల్లో కొట్టుమిట్టాడుతున్న పల్లెలకు రక్షణగా నిలవాల్సిన అధికారులు కెమికల్ మాఫియాచే అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫలితంగా చౌటుప్పల్, పోచంపల్లి మండలాల పరిధిలో కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన సమీప ప్రాంతాలలో ఎటు చూసిన ఫార్మా వ్యర్థాలే కనిపిస్తున్నాయి. ఫార్మా కంపెనీలు ప్రజలపై విషం చిమ్ముతున్న నిరోధించాల్సిన అదికారులు క్షేత్రస్థాయిలో దాడులు చేయలేకపోతుండడంతో రోడ్లకు సమీపంలోనే రసాయన వ్యర్థ పదార్థాలను వదిలేస్తుండడంతో తాము అంతు చిక్కని వ్యాధులతో మంచాన పడాల్సిన దుస్థితి నెలకొందని, దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాలకు చెందిన ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా బుసలు కొడుతున్న విషజలాలను శాశ్వతంగా నిరోధించడంతో పాటు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న కెమికల్ ఫ్యాక్టరీల నిర్వహకులపై కొరడా జలిపించడంతో పాటు ప్రాణాంతకమైన రసాయనాలను సమీప గ్రామాల్లోనే భూములు ఖరీదు చేస్తూ గుట్టుచప్పుడు కాకుండా బోరుబావుల ద్వారా భూగర్భంలోకి వదులుతున్న నిర్వహకులపై ఏ మేరకు కొరడా జలిపిస్తారో వేచి చూడాల్సిందే.

# బ్లాస్టింగ్‌పై చర్యలు ఏవి...

**చింతపల్లి,18అక్టోబర్,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మల్లారెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఒక కోళ్లఫారంలో సుమారు 20 ఫీట్ల లోతులో బావిని జిలెటిన్‌స్టిక్స్‌ను ఉపయోగించి బ్లాస్టింగ్‌కు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయాన్ని వార్త పత్రికలో " యధేచ్ఛగా బ్లాస్టింగ్ " అనే శీర్షిక ప్రచురితమైనప్పటికీ స్థానిక రెవెన్యూ,పోలీస్ శాఖ అధికారులకు చీమకుట్టినట్లైనా లేదని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.సంఘటన జరిగిన అనంతరం కనీసం అధికారలు కోళ్ల ఫారంను పరిశీలించకపోవడం విచారకరమని ప్రజలు భావిస్తున్నారు.ప్రమాదం జరిగి ప్రాణ నష్టం జరిగితే తప్ప అధికారులు రారాఅని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఈ సందర్భంగా సంబం దిత అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడ్డారనే వదంతులు జోరుగానే వినిపిస్తున్నాయి. నివారణ చర్యలు చేపట్టడంలో అధికారులకు చిత్త శుద్ది లేదని తెలుస్తోంది.నెంబర్ ప్లేట్‌లేని కంప్రె సర్ ట్రాక్టర్‌లతో జిలెటిక్ స్టిక్స్‌ను ఉపయోగించి పేలుడుకు పాల్పడుతుండటంపట్ల పలువురు అనుమాలు వ్యక్తం చేస్తున్నారు.పరిసర ప్రాంతాల రైతులకు ,మూగజీవాలకు బ్లాస్టింగ్ కారణంగా ఎలాంటి అపాయం జరుగకుండా ఇకనైనా అధికారులు కోళ్లఫారం యాజమాన్యం, కంప్రెషర్ మెషిన్‌తో జిలెటిన్‌స్టిక్స్‌ను వాడుతు న్నవారిపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఏవిదంగా స్పందిస్తారో వేచి చూడాలిమరి.

# కాలుష్యంతో ప్రాణాలు పోతేగాని పట్టించుకోరా..

**అధికారుల అడ్రస్ ఎక్కడ, స్పందించని జిల్లా యంత్రాంగం**

**కొరవడిన మైనింగ్, పొల్యూషన్ అధికారుల పర్యవేక్షణ**

**కలెక్టర్‌గారు మీరే మాకు దిక్కంటున్న గ్రామస్తులు**

**చింతపల్లి,18అక్టోబర్,ప్రభాతవార్త:**

చింతపల్లి మండల పరిధి చాకలి శేరిపల్లి గ్రామ శివారులోగల పిఎస్‌వి పలుగురాయి కంపెనీ ఏర్పాటుతో గత కొంతకాలంగా పరిసర గ్రామాలు, ప్రజలు కంపెనీనుండి వెలువడే కాలుష్యం కోరలో చిక్కుకుని నానా రకాల వ్యాధులతో దుర్భర జీవితంతో జీవిస్తున్నామని వార్త శీర్షికలో " పలుగురాయి కంపెనీతో ప్రాణాలకు ముప్పు " అని శీర్షికద్వారా రైతుల గోడును అధికారులకు తెలియజేసినప్పటికీ జిల్లా అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులకు గురవుతూ సరైన వైద్యం చేయించుకోలేక నానా ఇక్కట్లకు గురవుతున్నామన్నారు. ఒక వైపు కాలుష్యంతో పాటు కంపెనీ నుండి వెలువడే దుమ్ము ధూళితో పంట నష్టంతోపాటు పశువులు మేత



వేయలేకపోతున్నాయి. మేసినా అనారోగ్యంతో చనిపో తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.ఇటు మూగ జీవాలకు, అటు ప్రజలకు నష్టం కలిగిసునతన్న పలుగు రాయి కంపెనీని ఇక్కడినుండి తరలించాలని లేదా పరిశ్ర మవల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఈ తంతంగమంతా జిల్లా అధికా రుల దృష్టికి వెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్ల పలు విధాలా అనుమానాలు వ్యక్తంమవు తున్నా యని గ్రామస్తులు వాపోతున్నారు. పొల్యూషన్, మైనింగ్ అధికారులు తరచుగా పరిశ్రమలను పర్యవేక్షిం చకపో వడంతో సదరు కంపెనీల యాజమాన్యం పెట్రేగి పోయి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు లంచాలకు అలవాటు పడి సదరు కంపెనీలను పర్యవేక్షించడంలేదని గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చే యాలని గ్రామస్తులు ,రైతులు కోరుతు న్నారు. లేని ఎడ ల కలెక్టరేట్‌ముట్టడిస్తామనిగ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## పత్తి పంట ఎదుగుదల లేదని ఫిర్యాదు

– పరిశీలించిన అధికారులు



**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 18:** పత్తి యూస్ 7046 రకానికి చెందిన విత్తనం ఎదుగుదలలో తేడా ఉందని అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకురాగా శుక్రవారం ఏవో సరిత అధ్వర్యంలో శాస్త్రవేత్తలు పత్తి పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా అట్టి పత్తి పంటను డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రాములమ్మ, కంపసాగర్‌కు చెందిన శాస్త్రవేత్తలు పరిశీలించి రిపోర్ట్‌ను జిల్లా వ్యవసాయాధికారికి పంపిస్తామన్నారు. వారి వెంట రైతులు జక్కల శ్రీనివాస్, పగిళ్ల రమేష్, కొమ్మనబోయిన శంకర్, ఏఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన కల్లుగీత కార్మికులు

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 18:*



హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67వ వసంతోత్సవాలకు అనుముల మండల కల్లుగీత కార్మికులు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించి వాహనాల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వేములకొండ పుల్లయ్య, బొడ్డు లక్ష్మి, మండల అధ్యక్షులు కాట్నం యాదగిరిగౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌సైదులుగౌడ్, ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్యగౌడ్, కాట్నం పరమేష్‌గౌడ్, వడ్డగోని వెంకన్నగౌడ్, నర్సింగ్ రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్‌ను సన్మానించిన పీఆర్‌టీయు టీఎస్ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 18:*



హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిని అనుముల మండల పీఆర్‌టీయు టీఎస్ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఎల్లప్పుడు ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు మంచికంటి మధు, చెన్ను వెంకటరెడ్డి, మందా సైదులురావుగౌతమ్, పాంపాటి అరవింద్‌కుమార్, పెనుగొండ సుబ్బారావు, వడాన్య నోవా, సైదిరెడ్డి, సైదులు, మెగావత్ లోక్‌నాథ్, కన్మంత్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

– డ్రైవర్‌పై కేసు నమోదు

– రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు

– పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగింత



**చింతలపాలెం అక్టోబర్ 18 ప్రభాతవార్త** అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. ఈ ఘటన మండలపరిధిలోని గుడి మల్కాపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గుడిమల్కాపురం గ్రామంలోని పులి గోపి ఇంటిలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచి వాహనంలో అట్టి రేషన్ బియ్యాన్ని అశోక్ లేలాండ్ వాహనంలో లోడ్ చేస్తున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో సిబ్బందితో అక్కడకు చేరుకొని అతని ఇంటిలో తనిఖీ నిర్వహించగా ఏపి 39 యుకె 4482 అను నెంబర్ గల వాహనంలో సుమారు 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని లోడ్ చేసి ఉన్నాయన్నారు. వెంటనే వాహనాన్ని పట్టుకొని పంచనామా నిర్వహించి పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. అనంతరం రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించి అధికారుల ఫిర్యాదు మేరకు వాహనం డ్రైవర్ షేర్ మహ్మద్ గ్రామం (జగ్గయ్యపేట) ఖాసింపై సదరు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు : జెడ్పీ సిఈఓ శోభారాణి..

*చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త*





విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జెడ్పీ సిఇఒ ఎస్.శోభారాణి హెచ్చరించారు. ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులను పరిశీలించారు. ఈపీఆర్ మూమెంట్ చేయకుండా విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పిఆర్ ఎఈ నితీష్‌కుమార్‌కు మెమో జారీ చేయాలని ఎంపిడిఓ సూచించారు. కాగా అంతకు ముందు తూప్రాన్‌పేటలోని రెసి డెన్షియల్ గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో పారిశుధ్యం , సానిటేషన్ అంశాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని తెలుసు కున్నారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనను పరిశీలించి వారితో పాటు భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యాకుబ్ నాయక్, ఎంపిఓ అంజిరెడ్డి, పర్యవేక్షకులు విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## దండముల్కాపురంలో ఘనంగా కంఠ మహేశ్వర స్వామి బోనాల వేడుకలు

**చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి బోనాల మహోత్సవ వేడుకలను శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు. గౌడ కులస్తులు ప్రత్యేకంగా తయారు చేసిన బోనం, నీటి బిందెలతో ఊరేగింపు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం పెద్దలు వరుగంటి శ్రీనివాస్‌గౌడ్, ముస్తాదారుల సంఘం అధ్యక్షులు మునుకుంట్ల సుధాకర్‌గౌడ్, కంఠ మహేశ్వర స్వామి గుడి చైర్మన్ కలగోని శ్రీధర్‌గౌడ్, బుర్ర స్వామిగౌడ్, కలగోని అశోక్‌గౌడ్, బుర్ర ముత్యాలుగౌడ్, మునుకుంట్ల నర్సింహగౌడ్, పబ్బు శ్రీనివాస్‌గౌడ్, బుర్ర విజయ్‌గౌడ్, బుర్ర శివకుమార్, పల్లెకాడు దర్శన్‌గౌడ్, మునుకుంట్ల రాజుగౌడ్, వరుగంటి మహేష్‌గౌడ్, కొండ శివకుమార్‌గౌడ్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## పిడుగుపాటుతో పాడి గెదె మృతి

*గరిడేపల్లి,అక్టోబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని సోమ్లాతండ గ్రామంలో శుక్రవారం పిడుగు పడటంతో పాడిగెదె మృతి చెందిందని మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ తెలిపారు. సోమ్లాతండ గ్రామంలో గుగులోతు పుషింగ్‌బీవా నాయక్‌కు చెందిన పాడి గెదె సాయంత్రం వర్షం పడిన సమయంలో పిడుగు పడటంతో విద్యుత్ షాక్ గురై చనిపోయిందని తెలిపారు. సుమారు 50వేల విలువగల పాడి గెదె మృతి చెందటంతో ప్రభుత్వం ఆర్థికసహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## పిడుగుపాటుకు 30 గొర్రెలు, 9 మేకలు మృతి

– సుమారు రూ. 6లక్షలు నష్టం



**నేరేడుచర్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలం బోడల్‌దిన్న గ్రామ శివారులో శు క్రవారం వర్షంతోపాటు పిడుగు పడటంతో మేతకు సమీప ంలోని చెట్టు కిందకు వెళ్లిన 30 గొర్రెలు, 9 మేకలు మృతి చెందాయి. బాధితుల వివరాల ప్రకారం బోడల్‌దిన్న గ్రామానికి చెందిన మల్లెపూల లింగయ్యకు 100 గొర్రెలు ఉన్నాయి. అందులో తన కొడుకు రాజు 30 గొర్రెలను మేపేందుకు తీసుకు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం వర్షం వస్తున్న క్రమంలో 30 గొర్రెలను, అదే గ్రామానికి చెందిన యాలకని ఆంజనేయులుకు సంబంధించి 9 మేకలను ఇద్దరు కలిసి జువ్వి చెట్టు కిందకు తోలుకు వెళ్లగా అదే సమయంలో పిడుగు పడటంతో ఆ చెట్టు కిందకు తోలుకుని వెళ్లిన 30 గొర్రెలు, 9 మే కలు మృతి పిడుగుపాటుకు గురై అక్కడికక్క డే మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ.6 లక్షల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. తమను ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## రేవూరులో చోరీ, కేసు నమోదు

*మేళ్లచెరువు అక్టోబర్ 18 ప్రభాతవార్త*

మండలంలోని రేవూరు గ్రామంలోగల చాట్ల నాగరాజు ఇంటిలో దొంగలు పడి 2 తులాల బంగారం, 2 తులాల వెండి, సుమారు రూ.లక్ష విలువగల వస్తువులను దొంగిలించారని కేస నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పరమేష్ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

టీమ్ పిఎస్‌కె ఆధ్వర్యంలో ఉన్నత చదువులకు చేయూత అందించేందుకు నిరంతరం పాటుపడుతున్నామని పలువురు నాయకులు పేర్కొన్నారు. టీమ్ పిఎస్‌కె ఆధ్వర్యంలో సంజీవయ్య కాలనీకి చెందిన పొట్ట అశోక్-కృష్ణవేణి దంపతుల ప్రథమ పుత్రిక శ్రీ పొట్ట లాహరిక జబల్పూర్ ఐఐటిలో సీట్ సాధించడం పట్ల టీమ్ పిఎస్‌కె సభ్యులు స్పందించి వారు సమకూర్చిన రూ.20 వేల నగదును శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొట్ట మహేష్, పొట్ట భాస్కర్, మీసాల మధు, మంచాల లింగస్వామి, గోసుకొండ మహేష్, తిక్క నరేష్, చంద్రమౌళి, పొట్ట ప్రేమ్ రాజు, వెంకటేష్, ప్రవీణ్, లింగం, భరత్, భాను, ఉదయ్ భాను, బబ్బులు సాయి, మల్లేశం, భాను, బన్నీ, ధను తదితరులున్నారు.



# నేరసంస్కృతికి విరుగుడు పుస్తక పఠనమే

కోదాడ ప్రభాతవార్త:

నేరసంస్కృతికి తుదముట్టించడానికి, సమాజం సమతుల్యతను సాధించటానికి పుస్తకపఠనం శక్తివంతమైన పనిముట్టుగా ఉపయోగ పడుతుందని తెలంగాణ స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు అన్నారు. ప్రముఖ కవి ఉరచయిత జూలూరు గౌరీ శంకర్ రచించిన ఆత్మకథనాత్మక దీర్ఘకావ్యం జూలూరు పథం గ్రంధాన్ని సూర్యాపేట, నల్లగొండ, భువనగిరి జిల్లాలోని 94 గ్రంధాలయాలకు బహూకరించే కార్యక్రమ సభ శుక్రవారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించబడింది. సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బాణోతు బాలమ్మకు జూలూరు పథం 200 గ్రంధాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజం విద్వేషాల నుంచి బైటపడి శాంతివైపు పయనించాలంటే పుస్తకమే పదునైన ఆయుధమన్నారు. శాస్త్రసాంకేతిక రంగాలు ఎన్నెన్నో విప్లవాలను సృష్టిస్తున్నా వ్యక్తుల్లో సమాజంలో నైతిక విలువలను ప్రతిష్టించే శక్తి సాహిత్య సాంస్కృతిక రంగాలకే ఉంటుందన్నారు. పల్లె పల్లెనా గ్రంధాలయాలను ఎంతగా అభివృద్ధి పరిస్తే సమాజం అంతగా ప్రశాంతంగా ఉంటుందని పల్లె నాగేశ్వరరావు తెలిపారు. అంబేద్కర్ అధ్యయన జ్ఞానం ద్వారానే తన అట్టడుగు జాతులకు విముక్తి ప్రసాదించే మార్గాలను కనుక్కొనగలిగాడని, భారత రాజ్యాంగాన్ని దేశం చేతికి



అందించగలిగాడని తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు ప్రసేన్ మాట్లాడుతూ.. నడిగూడెం జమిందార్ నాయన వెంకన వెంకట రంగారావు తెలుగు భాషాభివృద్ధికి 120 గ్రంధాలయాలను స్థాపించి, 60 గ్రంధాలను ముద్రించి తెలుగు బాషాభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖవైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, రాయపూడి చిన్ని, పారసీతయ్య, సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, వంగీవీటి రామారావు, బద్దం బద్రారెడ్డి, పందిరి నాగిరెడ్డి, పయిడిమర్రి సత్యబాబు, బంగారు నాగమని, గంధం బంగారు, రావెళ్ళ సీతారామయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు, చింతలపాటి శ్రీనివాసరావు, అర్వపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి

కోదాడ ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఉన్న స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, వారికి కనీస వేతనం అమలు చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం ఎం.రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న స్కీం వర్కర్లు మధ్యాహ్న భోజనం అంగన్వాడీ ఆశ ఇతర కార్మికులకు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన బిల్లులు కానీ వేతనాలు కానీ గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయకుండా పిల్లలకు పరిపుష్టిగా ఆహారం అందించాలని, ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను ప్రభుత్వం వెంటనే నియంత్రణ చేయాలని ఈనెల 17 నుండి 28 వరకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, ఎమ్మార్వో కార్యాలయాల ముందు జరుగునున్న ధర్నాలను జయప్రదం చేయాలని, ఈ ధర్నాకు వివిధ రంగాలకు సంబంధించిన కార్మికులు ప్రజలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి శీలం శ్రీనివాస్, ఎలక సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోనల్ స్థాయి పోటీలకు కె.ఆర్.ఆర్ విద్యార్థి ఎంపిక

**కోదాడ ప్రభాతవార్త:** స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి సౌత్ జోనల్ విశ్వవిద్యాలయాల స్థాయి షటిలన బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు కలాశాల ప్రిన్సిపాల్



శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న నల్లగొండలోని మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయంలో నిర్వహించిన షటిల్ బ్మాడ్మింటన్ పోటీలలో 60 మంది క్రీడాకారులు పాల్గొనగా తమ కళాశాలకు చెందిన శ్రావణ్ కుమార్ విజేతగా నిలిచినట్లు తెలిపారు. ఈనెల 24వ తేదీ నుండి 27 వరకు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చెన్నైలో జరిగే సౌత్ జోనల్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో కళాశాల తరపున అనేక బహుమతులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, సహాయాచార్యులు సైదిరెడ్డి, నాగిరెడ్డి, శ్రీలత, డాక్టర్ ఎన్.నిర్మల, కుమారి, వి.వి.రెడ్డి తదితర బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కంపచెట్లను తొలగించి ఇబ్బందులు తీర్చాలి

నడిగూడెం,అక్టోబర్18,ప్రభాతవార్త :

మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్ళే రహదారులకు ఇరువైపులా గుబురుగా కంప చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నందున తొలగించాలని మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి నూతన నాగరాజు కోరారు. వర్షాలకు కంపచెట్లు విపరీతంగా పెరిగాయన్నారు. ఇరుకు రహదారులకు తోడు కంపచెట్లు పెరగడంతో మూల తిరుగుళ్ల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీ కొట్టుకునే పరిస్థితి నెలకొందని అన్నారు. అధికారులకు విన్నవించినప్పటికి స్పందన లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. బృందావనపురం, కేశవాపురం, కరివిరాల, సిరిపురం, వల్లాపురం, రామాపురం, తదితర గ్రామాలకు వెళ్ళే రహదారులకు ఇరువైపులా కంపచెట్లు గుబురుగా పెరిగాయన్నారు. మూల తిరుగుళ్ళ వద్ద మరింత ప్రమాదంగా ఉందన్నారు. ఆయా గ్రామాలకు నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వాహన చోదకులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాల్సి వస్తుంది. అధికారులు స్పందించి వెంటనే రహదారులకు ఇరువైపుల గల కంపచెట్లను తొలగించాలని రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని నాగరాజు కోరారు.

## ఐకేపీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మునగాల ప్రభాతవార్త:



ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత శుక్రవారం మండల కేంద్రంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు పండించిన ధానఆన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాలని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెచ్యూర్ ఆధారంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ప్రభుత్వ నిబంధన మేరకు రైతులు పండించిన ధాన్యాన్ని ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారరాయణ, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ రమేష్ దీన్ దయాల్, ఏఈఓ రమ్య, తేజ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, ఏపీఎం వెంకన్న, సత్యం, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**మద్దిరాల, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర పొందాలని, అదేవిధంగా సన్న రకానికి చెందిన 33 రకాల వడ్లకు అదనంగా రూ.500 బోనస్ ప్రభుత్వం అంద జేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఏపీఎం మైసయ్య, మండల వ్యవసాయ అధికారి అనిసా రుహి, సీసీ రమేష్, ఏఈవో ఆయూష రైతులు సౌదం శ్రీను, సందీప్ రెడ్డి, ఐకేపీ నిర్వాహకులు రాజేశ్వరీ, మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ



## తాటాకు తెగులుతో రైతుల దిగాలు

నడిగూడెం,అక్టోబర్18,ప్రభాతవార్త :



మండలంలో వరిపైర్లకు తాటాకు తెగుళ్ల సోకడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఆ పంట కోతకు వచ్చే సమయంలో వాతావరణంలో మార్పుతో తెగుళ్ళు సోకడంతో రైతులు వివిధ రకాల మందులను పిచికారి చేసినప్పటికి అదుపులోకి రావడం లేదు. దీంతో పెట్టుబడి పెరుగుతుందని, పంట దిగుబడి తగ్గుతే నష్టపోతామని రైతులు వాపోతున్నారు. వేల రూపాయలు అప్పులు చేసి వరి సాగు చేయగా తాటాకు తెగుళ్ళు సోకడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మండలంలోని రామాపురం, రత్నవరం, సిరిపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, తదితర గ్రామాలలో వరిపైర్లకు తాటాకు తెగుళ్ల సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు సూచనటు ఇస్తున్నప్పటికి తెగుళ్ళు అదుపులోకి రాకపోవడంతో నష్టపోతున్నారు. ఈ వానాకాలం పంట దిగుబడి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వార్షికోత్సవాలను విజయవంతం చేయాలి

నడిగూడెం,అక్టోబర్18,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పనివార్ల సంఘం 67వ వార్షికోత్స వాలు ఈ నెల 20న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కల్లుగీత కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు. అధిక సంఖ్యలో కల్లుగీత కార్మికులు ఈ వార్షికోత్స వాలలో పాల్గొనాలని అన్నారు. కల్లుగీత వృత్తి లక్షణ వృత్తిదారుల హక్కుల సంక్షేమానికి కల్లుగీత కార్మికుల సంఘం ఏర్పడిందని ఎన్నో ఉద్యమాలు చేపట్టి సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేసిందని అన్నారు. వార్షికోత్స వాలను విజయవంతం చేయడానికి కల్లుగీత కార్మికులంతా సహకరించాలన్నారు.

## ఆర్థిక సాయం చేసి భర్త ప్రాణాలు కాపాడాలని భార్య వేడుకోలు

మునగాల ప్రభాతవార్త:



మునగాలలో గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై హైదరాబాద్ నీలాద్రి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భర్త లంజపల్లి సైదులుకు ఆర్థికంగా సహాయం చేసి ప్రాణాలు కాపాడాలని లంజపల్లి మహేశ్వరి కోరారు. వివరాలోకెళ్తే మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన లంజపల్లి సైదులు మహేశ్వరి దంపతులు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబానికి విధి వక్రకరించింది. కుటుంబ పెద్ద లంజపల్లి సైదులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ హాస్పిటల్‌కు తరలించి వైద్యం చేపిస్తూ సైదులుకు చెందిన ఉన్న ఇంటిని రెండున్నర లక్షలకు అమ్మేసి వారం రోజుల్లో 5 లక్షలపైగా హాస్పటల్‌కు చెల్లించి వైద్యం చేపించారు. ఇంకా ఆరు లక్షల పైగా వైద్య చికిత్స ఖర్చులు ఉంటాయని డాక్టర్లు తెలిపారని ఆమె వివరించారు. ఇప్పటికే వీధిన పడిన మా కుటుంబానికి మానవత్త దాతృత్వంతో ప్రతి ఒక్కరూ తోచిన విధంగా ఆర్థిక సాయం 91008 22636 నెంబర్లకు గూగల్ పే ద్వారా అందజేయాలని లంజపల్లి మహేశ్వరి వేడుకుంది.




# అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రవేశాలకు అనుమతి ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**ఈ విద్యా సంవత్సరం నల్గొండ జిల్లాలో నల్గొండ ఐటిఐ (బాయ్స్), అనుముల, డిండి అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లకు అనుమతి**

**ఒక్కోక్క కళాశాలలో 172 సీట్లు**

**అడ్మిషన్లు పొందేందుకు చివరి తేది అక్టోబర్ 30,2024**

**జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** చదువుకున్న చదువుకుంటున్న నిరుద్యోగ యువతకు వివిధ వృత్తులలో నైపుణ్యాలను పెంపొందింపజేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలలో ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లాలో మొత్తం నాలుగు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలకు గాను ఈ సంవత్సరానికి నల్గొండ బాయ్స్(ఐటిఐ). అనుముల, డిండి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలకు అనుమతి వచ్చిందని ఈ సంవత్సరం నుండే ఈ కళాశాలల్లో కోర్సులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. జిల్లాలోని యువత ఈ నెల 30 లోపు ఆయా కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలలో ప్రవేశాల విషయమై శుక్రవారం కలెక్టర్ జిల్లా అధికారులు, సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒక్కో కళాశాలలో 172 సీట్లకు గాను 6 కోర్సులు ఉంటాయని 4 కోర్సులు (1) సంవత్సరానికి సంబంధించి ఉంటాయని 2 కోర్సులు మాత్రం (2) సంవత్సరాలకు సంబంధించి ఉంటాయని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందేందుకు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని అంతకన్నా ఎక్కువ చదివిన వారు సైతం అర్హులని ఆయన పేర్కొన్నారు. రెండు సంవత్సరాలు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లలో చేరి శిక్షణ తీసుకున్న తర్వాత నూరు శాతం జాబ్ గ్యారంటీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 25లోగా జిల్లాలో అనుమతించిన అన్ని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో నూటికి నూరు శాతం సీట్లు భర్తీ కావాలని ఇందుకు గాను ఒక్కోక్క కళాశాలకు నోడల్ అధికారిని నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలలో కోర్సుల ప్రవేశానికి గాను పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ఆయన ఆదేశించారు. నల్గొండ బాయ్స్ (ఐటిఐ) ఏటిసి కేంద్రానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను ఇన్‌చార్జిగా, అనుముల అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌కు డిఈఓను, డిండి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌కు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలలో అడ్మిషన్లపై స్థానిక కేబుల్ ఛానళ్లు, స్థానిక మీడియా, అధికారిక మీడియాలలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అలాగే ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో సైతం విద్యార్థులకు తెలియజేయాలని విద్యార్థులు ఈ నెల 25 నాటికి ఎస్ఎస్‌సి, కులం, ఇతర ధృవపత్రాలతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాల్లోని కోర్సులలో అడ్మిషన్లు పొందాలని చెప్పారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రం పనులను వేగవంతం చేయాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అన్ని ఏటిసిలలో పూర్తిస్థాయిలో సీట్ల భర్తీకి అధికారులందరూ టీం వర్క్ చేయాలని ఆదేశించారు. సోమవారం నాటికి ప్రతి కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య 100 దాటాలని ఈ నెల 25 వరకు 172 సీట్లు భర్తీ కావాలని చెప్పారు. స్థానిక సంస్థల అదపను కలెక్టర్ టి.పూర్ణచంద్ర, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రునాయక్ తదితరులు మాట్లాడారు.

# నకిరేకల్‌లో ప్రజా పాలన కాదు...రౌడీ పాలన

**బి.ఆర్.ఎస్. కార్యకర్తలపై విపరీతంగా దాడులు**

**అధికార పార్టీకి కొమ్ముగాస్తున్న పోలీసులు**

**పోలీస్ స్టేషన్లను ఎస్పీ తనిఖీ చేయాలి**

**లేకపోతే ఎస్పీ కార్యాలయం ముందు రాష్ట్ర నాయకత్వంతో ధర్నా నిర్వహిస్తాం.**

**విలేకర్ల సమావేశంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి**



**నల్లగొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** నకిరేకల్ నియోజకవర్గంలో ప్రజా పాలన కాకుండా రౌడీ పాలన జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డితో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గం లోని 6 మండలాలలో రోజు ఏదో ఒక మండలంలో బి.ఆర్.ఎస్. పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో ఎన్నికలు రిజల్ట్ రాగానే పోకల సైదులు అనే యువకుడిని నువ్వు బిఆర్ఎస్ కార్యకర్తవు అని కర్రలతో దాడి చేసి చెట్టుకు కట్టేసి కొట్టడం జరిగిందని, ఈ విషయంపై కేతేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా తిరిగి అతని పైనే ఎస్సై కేసు పెట్టడం జరిగిందని తెలిపారు. కేతపల్లి పట్టణంలో దసరా పండగ రోజు ముగ్గురు వ్యక్తులు ఇంటి ముందు కూర్చొని ఉండగా 14 మంది కాంగ్రెస్ కార్యాకర్తలు కావాలని వాళ్లపై రాడ్లతో కర్రలతో దాడిచేసి తలలు పగిలే విధంగా కొట్టడం జరిగిందని ఈ విషయంపై ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్కు వెళ్ళితే దెబ్బలు తిన్న వ్యక్తులపైనే కేసులు పెడతామని బెదిరి ఇవ్వడం ఎంతవరకు సమంజస్యమని మండిపడ్డారు. నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో ప్రైవేట్ స్థలంలో 15 సంవత్సరాల క్రితం బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయాన్ని వారి సొంత స్థలంలో నిర్మాణం చేసుకుంటే ఆ స్థలం ప్రభుత్వ స్థలంలో ఉందని రాత్రికి రాత్రే పార్టీ కార్యాలయాన్ని కూల్చివేసి అదే చోట కావాలని బొడ్రాయిని పెట్టడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిరేకల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్లో పార్టీ ప్రజా ప్రతినిధులను గేట్లు ముందు నుండే బయటకి పంపించే కార్యక్రమం జరుగుతుందన్నారు. కట్టంగూరు మండలంలోని చెరువు అన్నారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ గుండెగోని రాములు తను ఇంట్లో పనిచేసుకుంటూ ఉండగా కావాలని ఇంట్లోకి చొరబడి కళ్లలో కారం చల్లి అతనిని తీవ్రంగా కొట్టి గాయ పరిచారని పేర్కొన్నారు. ఈవిషయంపై కట్టంగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అతనిని ఒంటరిగా పిలిపించి కేసు రాజీ పడతావా లేదంటే నీపై అక్రమ కేసులు పెట్టమంటావా అని ఎస్సై పోలీస్ స్టేషన్లో బెదిరించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్. పార్టీ కార్యకర్తలపై కావాలని దాడులు చేపిస్తూన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఏది చెప్తే పోలీసు యంత్రాంగం అది చేయడం సరికాదన్నారు. రాష్ట్ర స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి నోటి దురుసుతో ప్రజలను భయపెడుతూ హైడ్రా పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని విమర్శించారు. పేద ప్రజలకు న్యాయం చేయాల్సినది పోయి వారే కావాలని వారిపై దాడులు చేయిస్తున్నారని ఈ పద్దతులు మార్చుకోవాలని ఇటువంటి పద్దతులు సరైన ఒక అవని హెచ్చరించారు. ఒక ఎమ్మెల్యేగా వీలైతే మేము చేసిన అభివృద్ధి పనులు మీరు 50% చేసి చూపించు అంతేకానీ ఈ చిల్లర కార్యక్రమాలు నిత్యం గొడవలు పెడుతూ కార్యకర్తలను ఇబ్బంది పెడుతూ కాలం గడిపే ప్రయత్నం చేయ్యొద్దన్నారు. మీ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన సమయంలో పది నెలలు గడిచిపోయింది. ఇప్పటివరకు ఏ ఒక్కచోట కూడా అభివృద్ధి పని జరగలేదన్నారు. ముందు నియోజకవర్గంలోని గ్రామాలలో అభివృద్ధి జరిగే విధంగా మాతో పోటీ పడాలి తప్ప చిల్లర రాజకీయాలతో కాదన్నారు. ఇక ముందు జరిగేతే జిల్లా ఎస్పీ ఆఫీస్ ముందు బి.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర నాయకత్వంతో ధర్నానిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ నకిరేకల్ నియోజకవర్గంలోని పరిసర ఆరు మండలాలలోని పోలీస్ స్టేషన్లో కేసులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించాలని కోరారు. ఇక పై నుండి నకిరేకల్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్.పార్టీ కార్యకర్తలపై దాడులు చేయడం జరిగితే దానికి తగిన మూల్యం చెల్లించుకోవాలసి వస్తుందని హెచ్చరించారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**పెద్దవూర, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న పలు ఎరువుల దుకాణాలలో ఏవో సందీప్ కుమార్ గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఎరువుల షాపులలో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నకిలీ పురుగుల మందులు అమ్మినట్లయితే తీసుకున్న ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు అమ్మినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని షాప్‌సీజ్ చేసా్తమన్నారు. ఈ కార్యక్రమంలో నిమమ్మల సాయిరెడ్డి, నాగరాజు, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు స్వాగతిస్తున్నా

**వాజ్‌పాయ్ హయాంలోనే నదుల ప్రక్షాళనకు అడుగు పడింది.**

**గత ప్రభుత్వాలు కేవలం మాటలనే పరిమితం**

**ప్రజాసమస్యలపై ప్రతి పక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**

**విలేకరుల సమావేశంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా**



**నల్లగొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన ప్రాజెక్ట్ స్వాగతిస్తున్నామని శాసన మండల ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాజ్‌పాయ్ ప్రభుత్వం హయాంలోనే నదుల ప్రక్షాళనకు అడుగు పడిందన్నారు. కేసిఆర్ కూడా రివర్ ఫ్రంట్ పేరుతో ప్రణాళిక తీసుక వచ్చారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు కేవలం మాటలకే పరిమితం అయ్యాయని విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల కోసం నందనవనంలో గతంలోనే వేయికి పైగా ఇళ్లు నిర్మించి ఇచ్చారని తెలిపారు. ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా ఏదో చేస్తున్నట్లు వ్యతిరేక ప్రచారం చేయడం కరెక్ట్ కాదన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రైతుల వేల ఎకరాల్లో పంటల సాగు చేస్తున్నారని, ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అన్నింటికీ రాజకీయ కోణంలో విమర్శించడం సమంజసం కాదని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు ప్రతిపక్షాల తీరును ఎండగట్టి అవసరమైతే మూసీ ప్రక్షాళన కోసం ఉద్యమానికి దిగాలని పిలుపునిచ్చారు.

## నీటి సరఫరాలో జాగ్రత్తలు పాటించాలి: ఈఈ

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*



మంచినీటి సరఫరాలో జాగ్రత్తలు పాటించాలని నల్లగొండ డివిజన్ మిషన్ భగీరథ ఈఈ శాంతకుమారి గ్రామ మంచినీటి సహాయకులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నాలుగు రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరాపై గ్రామ మంచినీటి సహాయకులకు ఇచ్చిన శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మంచి నీటి సరఫరాపై వారికి తగు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణలో పైప్‌లైన్‌ల రిపేర్, లీకేజీలు, సింగిల్‌ఫేజ్, త్రిపేజ్ మోటార్ల రిపేర్, త్రాగునీటి నాణ్యత, చేతిపంపు రిపేర్ తదితర అంశాలపై వారికి పూర్తి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం వారికి ఆమె డిప్యూటీ ఈఈ నగేష్, ఎంపీడీవో బాలరాజురెడ్డిలతో కలిసి శిక్షణ ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ మల్యాద్రి, శేఖర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, పానుగంటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన యుగేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రానికి చెందిన నూతనగంటి జగదీష్ ధనలక్ష్మి దంపతుల కుమార్తెలు, కుమారుడు శృతి, లాస్య, కార్తీక్‌ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం శుక్రవారం జన ప్రియ గార్డెన్‌లో జరిగింది. మాజీ జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి పట్టువస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని ఆ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైబసా మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, కోట్ల జగదీష్, నూతనగంటి ఈశ్వర్, సురకారపు నగేష్, శ్రీను, కట్ట వెంకట్ రెడ్డి, చెట్లపల్లి శ్రీనివాసులు, బొడ్డుపల్లి మల్లికార్జున్, గోవర్ధన్ పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# నకిలీ విత్తనాలు ,ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

..ఏవో శ్రావణకుమారి

**చింతపల్లి,18అక్టోబర్,ప్రభాతవార్త:** నకిలీ విత్తనాలు ,ఎరువులు,పురుగుల మందులు విక్రయించి రైతులను మోసం చేసేనత కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువులు విత్తనాల వ్యాపారులు రాష్ట్ర వ్యవసాయశాఖ నిబంధనలకు లోబడి విక్రయాలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి అన్నారు.చింతపల్లి మండలంలోని పలు ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాలను శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణదారులు రైతులకు ఎరువులు,విత్తనాలు ,పురుగుల మందులు విక్రయించిన వెంటనే బిల్లు రసీదు ఇస్తున్నారా లేదా, స్టాక్ రిజిస్టర్ మెయింటెనెన్స్ చేస్తున్నారా లేదా,విత్తనాలు ఎరువులు పురుగుల మందులు ఎక్కడి నుండి దిగుమతి చేసుకుంటున్నారనే విషయాలపై ఆరాతీశారు. ఎరువులు లూజుగా విక్రయించరాదని దుకాణాదారులను ఆదేశించారు.నకిలి విత్తనాలు విక్రయించి రైతులకు అన్యాయం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎరువులకోసం రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతీ రోజు స్టాక్ చూసి ఎరువులు తెప్పించుకోవాలని సూచించారు.



మారుమూల గ్రామాలలో బ్లాక్‌లో ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ,నాణ్యత లేని ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అమ్మితే డీలర్లపై చట్టరీత్యా కఠిన చర్యలతోపాటు, క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయిన హెచ్చరించారు.రైతులు అధీకృత లైసెన్స్ పొందిన డీలర్లవద్దనే కొనుగోలు చేయాలన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించొద్దు



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ ఛైర్మన్, పీఏసీఎస్ ఛైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 పొందాలని, ధాన్యం డబ్బులు వారంలో నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సన్నరకం ధాన్యం పండించిన రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అంతకు ముందు ఎమ్మెల్యే, డెయిరీ కార్పొరేషన్ ఛైర్మన్‌లను సంఘం కార్యాలయంలో ఛైర్మన్ దయాకర్ రెడ్డి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, ఎంపీడీవో జయలక్ష్మి, ఏఈఓ వీణకుమారి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహా, గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, సింగిల్విండో డైరెక్టర్లు కూరాకుల అంజయ్య, దోర్నాల రామచంద్రయ్య, బొడిగె సైదులు, గోపగోని శేఖర్, గడకారి చంద్రయ్య, సీఈవో రాజమల్లయ్య, నాయకులు బండ కిష్టయ్య, దుబ్బ కుమారస్వామి, బండ కిష్టయ్య ఆవుల యాదయ్య, కామాటి లింగయ్య బుస్సు నర్సింహా, గార్లపాటి చంద్రశేఖర్, బండ లింగస్వామి, కుంభం భాషయ్య, చెరుకు స్వామి, రాచకొండ శ్రీనివాస్, గోపగోని నర్సింహా, కొండె శ్రీశైలం, బొమ్మిడి సంజీవరెడ్డి, వరకాంతం అంజిరెడ్డి, బుస్సు శ్రీనివాస్, బడే రవి, కాసర్ల రాజు, నాయకులు డైరెక్టర్లు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ...ఆచార్య నిత్యానందరావు

..హర్షం ప్రకటించిన సాహితి మేఖల



**చండూరు,18అక్టోబర్,ప్రభాతవార్త:** హైద్రాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య వెలుదండ నిత్యానందరావు నియామకం పట్ల చండూరు సాహితీమేఖల హర్షం ప్రకటించింది. నిత్యానందరావుకు సాహితీమేఖలతో దగ్గరి సబంధం ఉందని , మద్దోజు సుగుణాచాఇర కలం కాలం పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారని సాహితీమేఖల సభ్యులు మద్దోజు సుధీర్‌బాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలగు సాహితీ విద్యార్థులు నిత్యానందరావు పర్యవేక్షణలో పలు డాక్టరేట్‌లు సాధించారు. అంగడిపేటకు చెందిన డాక్టర్ సచ్చిదానంద వీరి పర్యవేక్షణలో పిహెచ్‌డి పట్టాను సాధించారు.నిత్యానంద సారధ్యంలో తెలుగు విశ్వవిద్యాలయంల నూతన ఒరవడిలో కొనసాగాలని సాహితీమేఖల ప్రధాన కార్యదర్శి పున్న అంజయన, ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన్న భిక్షమయ్య,ప్రధాన సభ్యులు మద్దోజు సుధీర్‌బాబు, డాక్టర్ సచ్చిదానంద, నిర్మాలానంద, చిదానంద, డాక్టర్ ఇడుకోజు శ్రీనివాసచారితో పాటు పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కోడి శ్రీనివాసులుకు మహాత్మాగాంధీ శాంతి పురస్కారం

*చండూరు,18అక్టోబర్,ప్రభాతవార్త:*



ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ ఫౌండేషన్,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులుకు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024కు ఎంపికయ్యారు. ఈయన ఈ అవార్డును ఈ నెల 22వ తేదీన హైద్రాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంనందు అందు కోనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, దయానంద్‌లు, ఎంపి అనిల్‌కుమార్ యాదవ్,రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్,గోపిశెట్టి నిరంజన్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రాజనారాయణ్‌లు పాల్గొంటారని తెలిపారు.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తాను గాంధీజీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకుగాను ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు.

# నో పార్కింగ్ నందు వాహనాలు నిలిపి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*



నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్, రామగిరి, ఓల్డ్ సిటి, ఆర్టీసి బస్టాండ్ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నో పార్కింగ్‌లో వాహనాలు నిలిపి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వాహనాలను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దాదాపు 50 వాహనాలను వెహికిల్ లిఫ్టింగ్ (టోయింగ్ వెహికిల్) ద్వారా పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ట్రాఫిక్ సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణంలో వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలు ఎక్కడబడితే అక్కడ నిలిపితే చర్యలు తప్పవని అన్నారు. వాహనదారులు తమ వాహనాలను నో పార్కింగ్ నందు పార్క్ చేసిన, రాంగ్ రూట్ వెళ్లిన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సహకరించాలని అన్నారు.

# ఉపాధ్యాయులు ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*



త్వరలో జరుగనున్న నల్లగొండ - వరంగల్ - ఖమ్మం జిల్లాల నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా 2018 నవంబర్ 1 నుండి 2024 అక్టోబర్ 31 వరకు కనీసం మూడేళ్ళ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ తప్పకుండా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని పీఆర్‌టీయూటీఎస్ చిట్యాల మండల అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి కోరారు. ఓటు హక్కు నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిట్యాల మండలం వట్టిమర్తి, వనిపాకల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ఓటుహక్కు నమోదు పత్రాలను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనయ్య చారి, పి.రమేష్, యూనియన్ మండల ప్రధానకార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాదం భిక్షపతి, దంతూరి సైదులు గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గంపల రవీందర్ రెడ్డి, ఎన్నమల నర్సింహా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణి

*మర్రిగూడ,18అక్టోబర్,ప్రభాతవార్త:*



మండలంలోని కొట్టాల గ్రామపంచాయతీకి చెందిన మేదరి నిర్మల భర్త లింగయ్య ,కల్లెట్ల వెంకటేశం తండ్రి అంజయ్య అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానాలో చికిత్స పొందారు.మునుగోడు మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను నామాపురం మాజి ఎంపిటిసి ఊరిపక్క సరితా నగేష్ శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు లపంగి బిక్షం,చేపూరి సైదులు, నీలకంఠ శివ, ఊరిపక్క నర్సింహ, ఏరుకొండ లచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.శుక్రవారం మండలంలోని నార్కట్‌పల్లి, యల్లారెడ్డిగూడెం ,ఎ.పి.లింగోటం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ ఎంపిడిఓ సుధాకర్‌లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి సరైన మొత్తాన్ని పొందాలని, అదే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు.రైతుల రుణమాఫిని చెప్పిన విధంగా అమలు చేసి తాము ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తారనడానికి నిదర్శనమని అన్నారు.కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, నాయకులు సట్టు సత్తయ్య, నేతగాని కృష్ణ, పాశం శ్రీనివాస్ రెడ్డి,రాధారపు భిక్షపతి విజయలక్ష్మి ,గాయం శ్యాంసుందర్ రెడ్డి, గడుసు శేఖర్ రెడ్డి, రేగట్టె నారాయణ రెడ్డి, రేగట్టె నర్సింహ్మా రెడ్డి, సార శంకర్, ఇడుకుళ్ళ భిక్షమయ్య,సంపత్,వారాల రమేష్, ఎస్.కె.సమ్మద్,గద్దం పశుపతి,అన్ని గ్రామాల మాజి ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు ఆయా సెంటర్ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటానన్న ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన చెర్వుగట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు వంటెపాక శంకర్, శేఖర్‌ల తల్లి వంటెపాక యాదమ్మ దశదిన కర్మకు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం హాజరయి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించడంతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గ్రామానికి చెందిన మొటె శంకర్ కుమారునికి తలకు గాయమై శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలందరూ తమ కుటుంబ సభ్యులని వారికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, గడుసు శేఖర్ రెడ్డి,రేగట్టె నవీన్ రెడ్డి, నేతగాని కృష్ణ, వారాల రమేష్, రేగట్టె నర్సింహ్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అండర్‌పాసింగ్‌లో లైటింగ్ ఏర్పాటు చేయండి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నిర్మించిన ఫ్లైఓవర్ అండర్‌పాస్ వద్ద లైట్లను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. నిత్యం రద్దీగా ఉండడం వలన రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, పంచాయితీ సిబ్బందితో అండర్‌పాస్‌లో ఉన్న చెత్త , బురదలను తొలగించి శుభ్రపరిచి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.రాత్రి వేళల్లో పాములు, తేళ్ళు, విషపురుగులు తిరుగుతున్నాయి కనుక తక్షణమే స్పందించి అండర్ పాసింగ్‌లో లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు.

# దంత గాయాల చికిత్సపై అవగాహన

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



ఎటువంటి ప్రమాదాలలో తగిలే దంతాల గాయాలు వాటి చికిత్స విధానాలపై రోగులకు అర్థమయ్యేవిధంగా దృశ్యరూపకంతో అవగాహన కల్పించారు కామినేని ఆస్పత్రి డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ విభాగం దంత వైద్య విద్యార్థులు, వైద్యులు.గురువారం వరల్డ్ ట్రామాడే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పళ్ళ గాయాలు, వాటి చికిత్స విధానాల పట్ల అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు డా॥మహేశ్, డా॥అనులేఖ, డా॥రాజాబాబు డా॥జయప్రద రెడ్డి, డా॥జయ నాగేంద్ర కృష్ణ, డా॥రజని, డా॥ఇమ్రాన్, డా॥సాయికృష్ణ, డా॥పవన్, పిజి మరియు యుజి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ రక్షక్ జిల్లా కార్యదర్శిగా వేణుగోపాల్ రెడ్డి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



:చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన మంద వేణుగోపాల్ రెడ్డి ఆర్టీఐ రక్షక్ నల్లగొండ జిల్లా కార్యదర్శిగా నియమితు లయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అమనగంటి సతీష్ శుక్రవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వేణు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజలందరికి అవగాహన కల్పించి సామాజిక బాధ్యతను పెంచుతానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అమనగంటి సతీష్, జిల్లా అధ్యక్షుడు కునూరు మధుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ స్థాయిలో ఎంజియుకు గుర్తింపు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపును కొనసాగించాలని మరింత పేరును తేవాలని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అలువాల రవి అన్నారు.కేంద్ర ప్రభుత్వ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మశాలలో ఈ నెల 22 నుండి 31 వరకు నిర్వహించే ఎన్ఎస్ఎస్ జాతీయ సాహస శిబిరంలో పాల్గొనే విద్యార్థులను ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥పసుపుల మద్దిలేటితో కలిసి అభినందించారు.జాతీయ స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో నిబద్ధతతో సేవలందించి ఎంజియు పేరును నిలబెట్టాలని ఆయన వారికి సూచించారు.కార్యక్రమంలో పాల్గొంటున్న కంటిజెన్సీ లీడర్ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ రావు, పురుషులు, మహిళల విభాగంలో ఎంపికైన వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు నిరంజన్, శంకర్, శ్యాంసుందర్, వెంకటేశ్, నాగార్జున, రవళి, సంధ్య, కళ్యాణి, స్వాతిలను వారు అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీను కుటుంబానికి అండగా ఉంటా...

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



ఇటీవలి గుండెపోటుతో మృతి చెందిన మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మన్యం శ్రీను కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అన్ని విధాలుగా అండగా ఉంటానని గ్రామ మాజి సర్పంచ్ కొండూరు శంకర్ అన్నారు.గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.భవిష్యత్తులో తనకు తోచిన మేరకు వారి కుటుంబానికి అండగా నిలుస్తానని భరోసా కల్పించారు.కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు వెంకన్న, సతీష్,శ్రీను, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల్లారా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

**నకిరేకల్ 18 ప్రభాతవార్త**



రాబోయే మార్చిలో జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత గల ఉపాధ్యాయులు తమ ఓటును వెంటనే నమోదు చేసుకోవాలని ఏపియుఎస్, టిపియుఎస్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు తీకుళ్ల సాయిరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఆయన శుక్రవారం నల్గొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు చందుపట్ల, మంగళపెల్లి హైస్కూల్స్ తదితర పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడారు. 2019 లో ఉన్న ఓటరు జాబితా పూర్తిగా రద్దయినందున ప్రతి ఒక్కరు మళ్లీ నమోదు చేసుకోవాలని తెలిపారు. నమోదుకు నవంబర్ 6వ తేది వరకు గడువు ఉన్నప్పటికి వెంటనే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏపియుఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు గుంటి మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మూడుదొడ్ల శంకరయ్యకు నివాళులర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**నకిరేకల్ 18 ప్రభాతవార్త**



నకిరేకల్ మున్సిపల్ పరిధిలో గల మాజీ వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూడుదొడ్ల శంకరయ్య ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి, వెంకన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు నివాళులర్పించారు.

# జరుగబోయే ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**విద్యార్థులు యువత పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు విద్యార్థులు, యువత పూర్తి కృషి చేయాలని బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్ అన్నారు.గురువారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశంలో మండల యుజన నాయకులతో కలిసి పాల్గొన్నారు.పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి ప్రతి యువజన నాయకుడు చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బోయపల్లి సాయి కుమార్, ఆవుల శ్రీధర్, సాయి, కళ్యాణ్, విక్రమ్, అమరేందర్, వినోద్, కాలిం, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేయాలి

## -టీజీ ఎస్పీ చైర్మన్ మహేందర్ రెడ్డి

*భువనగిరి ప్రభాతవార్త:*

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ త్రీ పరీక్షల నిర్వహణపై చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్, ప్రభుత్వం, అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గ్రూప్ త్రీ, టూ, పరీక్షలు నిర్వహణకు యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉండాలని, స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని, రూట్ మ్యాప్‌ల ప్రకారం సిబ్బందిని నియమించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 15 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా 6216 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, రెవెన్యూ, పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణకు సిద్ధంగా ఉంచడం జరుగుతుందని టీజీపీఎస్సీ చైర్మన్‌కు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథ రావు, ఎగ్జామ్స్ సూపరిండెంట్ పార్థసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత అనిల్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## -అనిల్‌ను ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్, ఏఆర్ 36 మలేషియా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ నుండి 13వ తేదీ వరకు మలేషియాలో నిర్వహించినటువంటి 36వ ఇంటర్నేషనల్ ఓపెన్ మాస్టర్ చాంపియన్ టోర్నమెంట్‌లో భారతదేశానికి 4 మీటర్ల రిలే ఈవెంట్లో రెండవ స్థానం సాధించి రజత పథకాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ హనుమంతు కే.జెండాగే వారిని శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతదేశానికి రజిత పథకం సాధించడం గొప్ప విషయమని, వారు గత మూడు సంవత్సరాలుగా అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌లో మన భువనగిరి పట్టణం నుండి పాల్గొనడం మనకెంతో గర్వకారణమని అన్నారు. జిల్లా యువజన, క్రీడల అధికారి కే.ధనంజనేయులు మాట్లాడుతూ.. అంతకుముందు అంబోజు అనిల్ ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూనే ఖాళీ సమయంలో అథ్లెటిక్స్‌లో కసరత్తు చేస్తూ గతంలో రెండుసార్లు అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌లో పాల్గొని 8 పథకాలను సాధించడని అందులో రెండు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్, నాలుగు బ్రాంజ్ మెడల్స్ ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని క్రీడాకారులుగా ఎదగాలని తెలిపారు.



# అనుమతులు లేకుండా ఇళ్లను నిర్మిస్తే కూల్చివేస్తాం

## -రామానుజుల రెడ్డి మున్సిపల్ కమిషనర్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలో స్థానిక తాత నగర్‌లోని ఇండియన్ గ్యాస్ ఆఫీస్ సమీపంలో నక్కల పద్మావతి భర్త ఆంజనేయులు అనుమతులు లేకుండా ఇల్లు నిర్మాణం చేయగా కట్టడాలను కూల్చి వేయుటకు నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్ జారీ చేసినప్పటికీ స్పందించనందుకు గాను సదరు ఇంటి నిర్మాణమును శుక్రవారం మున్సిపల్ అధికారులు, పురపాలక సంఘం సిబ్బంది జెసిబి సహాయంతో కూల్చి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలందరూ కూడా భవన నిర్మాత అనుమతులు పొందకుండా ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని, భవన నిర్మాణ అనుమతులు పొందిన పిదపనే నిర్మాణాలు చేసుకోవాలని హెచ్చరించారు.





# పారిశుద్ధ్య కార్మికులపై బెదిరింపులను ఆపాలి

## -మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన కార్మికులు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కార్మికులను నాలుగుసార్లు పంచుకొట్టాలని బెదిరిస్తుండడంతో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఐదు సంవత్సరాల నుండి భువనగిరి మున్సిపాలిటీలో ట్రాన్స్ఫర్ కాకుండా పైరవీలు చేసుకుని ఇక్కడే ఉంటూ కార్మికులను బెదిరిస్తున్నారని, ఉదయం 5 గంటల నుండి కష్టపడి పని చేస్తుంటే అధికారులు, జవాన్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు నాలుగు సార్లు హాజరు ఇవ్వాలని ఇబ్బందికి గురి చేస్తున్నారని, కార్మికులకు నూనెలు, సేఫ్టీలు, షూలు, ఇవ్వకుండా ఇస్తున్నట్లుగా ఫోటో కొట్టి మళ్లీ రిటర్న్ తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం మంజూరు చేస్తున్న వాటిని కార్మికులకు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా 2011-12 కాంట్రాక్ట్‌లో ఉన్న పీఎఫ్ డబ్బులను అధికారులు కాలయాపన చేయకుండా ఇప్పించాలని, కార్మికులపై కక్ష సాధింపు కొనసాగిస్తే మెరుపు సమ్మెకు పిలుపునివ్వవలసి వస్తుంది. యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బట్టు కొండయ్య, మంజుల, పారిశుద్ధ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## -ప్రభుత్వమందిస్తున్న బోనస్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

*మిర్యాలగూడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

ప్రస్తుత వానకాలం సీజన్‌లో సన్నధాన్యం కొనుగోలు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి, ఫాక్స్ అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతులకు మద్దతుతో పాటు బోనస్ అందిస్తూ చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్‌యార్డులో శుక్రవారం మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసినధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌తో కలిసి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు రైతులు ధాన్యాన్నికొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరతో పాటు బోనస్‌ని పొందాలని, అందుకోసం జిల్లాలో 375 కేంద్రాలను ప్రారంభించే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే185 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. మిగిలిన వాటిని ఒకటి, రెండు రోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ ప్రాంతంలో ధాన్యం రాకఎక్కువ ఉన్నందున ప్రతి గ్రామంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంతో 74 కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అవసరమైతే మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే మద్దతు ధర, బోనస్ కలిపి మిల్లర్లు అంతకంటేఅదనంగా ధర చెల్లిస్తే వారికి విక్రయించాలన్నారు. మిల్లుల్లో ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ వర్తించదని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిత్యం సమీక్ష చేస్తూ, ధాన్యం విక్రయించిన రైతులకు ఖాతాల్లో రెండు రోజుల్లోనేనగదు జమ చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకంగా సెల్: 9963407064 నెంబర్ కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, అందులో భాగంగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి క్వింటాకు రూ.500లు బోనస్ ఇస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంట అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, కొనుగోళ్లపై అసత్య ప్రచారాలు నమ్మవద్దన్నారు. అలాంటి వారి పట్ల ప్రభుత్వంఅప్రమత్తంగా ఉంటూ అవసరమైతే వారిపై కఠిన చర్యలు తీసుకుమంటామన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి మొదటిసారి వచ్చినజిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో పాటు మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌లను మిర్యాలగూడ ఎంసి సహాయ కార్యదర్శి బాల్‌శెట్టి మధుబాబుగౌడ్, సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, రైస్‌మిల్లర్స్ రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి (బాబి), తహశీల్దార్ హరిబాబు, ఎఎంసి సహాయకార్యదర్శి బాల్‌శెట్టి మధుబాబుగౌడ్, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఎడిఏ దేవ్‌సింగ్, ఏఓ ధీరావత్ సైదానాయక్, ఆర్ఐ సత్యనారాయణ, సిఐలు లచ్చయ్య, యాదగిరి, ఎఇఒలు రమేష్‌నాయక్, అఫ్రీన్, నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, గుండు నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# గడువు ముగిసినా నోరు మెదపరా?

## కస్టం మిల్లింగ్ ధాన్యం అప్పగించేందుకు మిల్లర్ల దొడ్డి దారి!

ప్రభాతవార్త, నల్లగొండ :

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొంతమంది మిల్లర్లు సంవత్సరాల తరబడి కస్టం మిల్లింగ్ ధాన్యాన్ని పెండింగ్‌లో పెట్టి రూ. కోట్లు ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని మార్కెట్లో అమ్ముకొని ఆ డబ్బుతో వ్యాపారాలు చేసుకొని కోట్లకు పడగలెత్తారు. కాగా, గత ప్రభుత్వానికి భిన్నంగా కొత్తగా వచ్చిన ప్రభుత్వం మిల్లర్ల ఆగడాలు అడ్డుకట్ట వేసే దిశగా అడుగులు వేస్తుంది. ఆయా మిల్లులను గుర్తిస్తూ వాటిపై యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సీఎంఆర్ పెండింగ్‌లో ఉన్న మిలన్లర్లను గుర్తించి ధాన్యం ప్రభుత్వానికి అప్పగించేందుకు వాటికి చివరి గడువుగా సెప్టెంబర్ 30 వరకు ఇవ్వాలని డెడ్‌లైన్ పెట్టింది. ప్రభుత్వం పెట్టిన గడువు ముగిసినప్పటికి ఇప్పటి వరకు ఎన్ని మిల్లుల్లో ఎంత ధాన్యం రికవరీ అయింది? ఇంకా ఎన్ని మిల్లులు ఎంత ధాన్యం ఇవ్వాల్సి ఉంది..? ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జీరో పర్సెంట్‌లో ఎన్ని మిల్లులు ఉన్నాయి.

వందశాతం టార్గెట్ పూర్తి చేసుకున్న మిల్లులు ఎన్ని అన్నది బ్రహ్మ రహస్యమే. ఇంతకి కస్టమ్ మిల్లింగ్ ధాన్యం అప్పగించని మిల్లులపై అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారు.? మిల్లులను వేలం వేసి ఆ మొత్తాన్ని రాబడతారా లేక రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్లుగా వదిలేస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే మిల్లర్లు సంవత్సరాల తరబడి ప్రభుత్వానికి మస్కా కొడుతూ సాగించిన దందా మరోమారు తెరపైకి వచ్చి ప్రచారం జోరందుకుంది. దీంతో మిల్లర్లు అధికారులను మచ్చిక చేసుకునేందుకు మామూళ్ల మత్తులో దించేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్టు సమాచారం. అందుకు ప్రత్యేకంగా బంగారు ఆభరణాలు తయారు చేసేందుకు ఆర్డర్లు ఇచ్చినట్టు ప్రచారం జోరందుకుంది.

నోరు మెదపలి అధికారులు :

ప్రభుత్వం రైతుల వద్ద సేకరించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి గడువు లోపు తిరిగి ప్రభుత్వానికి మిల్లింగ్ చేసిన ధాన్యాన్ని అప్పగించాలి. అది నిరంతర ప్రక్రియ అంతా అధికారుల పర్యవేక్షణలో కొనసాగాలి. కానీ, గత పదేళ్లలో ఎక్కడ ఇది అమలు కాలేదు. సంవత్సరాల తరబడి ప్రభుత్వం ఇచ్చే ధాన్యాన్ని తీసుకోవడమే తప్ప తిరిగి అప్పగించే ప్రక్రియ ఎక్కడా జావుగా జరగలేదనేది జగమెరిగిన సత్యం. అయితే, అందుకు అధికారులు ప్రధాన కారణమనేది కాదనలేని నిజం కోట్ల రూపాయల ధాన్యాన్ని తీసుకొని వ్యక్తిగత వ్యాపారాలను అభివృద్ధి చేసుకున్న మిల్లర్లు అందుకు అధికారులను మచ్చిక చేసుకొని మాయ చేసేవారనేది అప్పట్లో బహిరంగ రహస్యమే. అయితే, కొత్తగా వచ్చిన ప్రభుత్వం ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తూ సివిల్ సప్లై శాఖపై దృష్టి సారించింది. జరిగిన తప్పిదాలను గుర్తించిన ప్రభుత్వ పెద్దలు అడ్డుకట్ట వేసేందుకు మిల్లర్లపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందుకు సెప్టెంబర్ 30 చివరి తేదీగా గడువు విధించారు. మిల్లర్లకు ఇచ్చిన గడువు ముగిసినప్పటికి ఇప్పటి వరకు మిల్లర్ల నుంచి ఎంత ధాన్యం రికవర్ అయింది, ఎంత ధాన్యం పెండింగ్ ఉంది? జిల్లా వ్యాప్తంగా జీరో పర్సంటేజీలో ఎన్ని మిల్లులు ఉన్నాయి. వంద శాతం పూర్తి చేసిన మిల్లులు ఎన్ని మిల్లులు ఉన్నాయి. వంద శాతం పూర్తి చేసిన మిల్లులు ఎన్ని సీఎంఆర్ ఇవ్వని మిల్లులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. గడువు ముగిసిన అధికారులు ఎలాంటి చర్యలకు ఉపక్రమించకపోవడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

అధికారులకు దసరా.. దీపావళి ఆఫర్‌లు..

సీఎంఆర్ పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి అప్పగించేందుకు ప్రభుత్వం మూడు నెలల క్రింద అవకాశం ఇస్తూ సెప్టెంబర్ 30 లోపు అప్పగించేందుకు అవకాశం కలల్పించింది. అయినా, మిల్లర్ల నుంచి ఎలాంటి స్పందన లేక పోవడం సివిల్ సప్లై అధికారులకు తలనొప్పిగా మారింది. మిల్లర్లు మాత్రం అధికారులను మచ్చిక చేసుకొని మస్కా కొట్టేందుకు భారీ నజరానాతో అధికారుల నోరు మూసేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ మేరకు బంగారు నగలను ఆర్డర్ ఇచ్చి తయారు చేయిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. గత పదేళ్లుగా ఇదే తంతు కొనసాగడంతో అలవాటు పడిన మిల్లర్లు అధికారులను అడ్డు పెట్టుకొని మరో మారు ప్రభుత్వానికి మస్కా కొట్టే పనిలో నిమగ్నమయినట్లుగా తెలుస్తుంది.

మిల్లర్లు షిఫ్టింగ్ చీటింగ్ దందాకు యత్నం...

ప్రభుత్వం రైతుల వద్ద సేకరించిన ధాన్యాన్ని మిల్లింగ్ కోసం మిల్లర్లకు అప్పజెప్పి అందుకు ఖర్చులను సైతం ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇది నిరంతర ప్రక్రియ ఆ నిబంధనలకు కొంత మంది మిల్లర్లు తిలోదకాలు ఇస్తూ అధికారులను మచ్చిక చేసుకోవడం ఆపై అక్రమాలకు తెరలేపడం ఇక్కడ అనవాయితీగా మారింది. మిల్లర్లు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన అధికారులు అక్రమాలకు కాదనలేని నిజం. అదే అదునుగా భావించిన మిల్లర్లు ఆ దందాను అలవాటుగా మార్చుకొని నిబంధనలకు తిలోదకాలు ఇస్తు మరో మారు షిఫ్టింగ్ చీటింగ్ దందాకు దారులు సుగమం చేసుకుంటున్నట్లు తెలస్తుంది. అయితే ఈ విషయంపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే మరి.

## గోదావరి జలాలతో చెక్ డ్యాంలు సముద్రాన్ని తలపిస్తున్నాయి

### -ఎమ్మెల్యే సామేలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

బిక్కేరు వాగులో నిర్మించిన చెక్ డ్యాంలు గోదావరి జలాలతో నిండి సముద్రాన్ని తలపిస్తూ పొంగిపొర్లతో పారుతున్నాయని దీంతో 25 గ్రామాలకు నీళ్లు వచ్చాయని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండల పరిధిలోని జానకీపురం చెక్ డ్యాం వద్ద శుక్రవారం గోదావరి జలాలకు ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండిన ఏటికి గంగకు తెచ్చానని, తనను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు. కాబట్టి నీళ్లు వచ్చాయని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలిస్తే బిక్కేరువాగులో ఇసుక ఉండకపోవని అన్నారు. యాసంగి వరి పంటలకు అడ్డగూడూరు, మోత్కూర్ ప్రాంత బిక్కేరులోకి నీరు అందిస్తానని, దీంతో పుట్లకొద్దీ పంట పండాలని ఆకాంక్షించారు. పదేండ్ల పాపిష్టి పాలన పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇసుక బవండ్ అయిందని, అదే ఇసుకలోకి గోదావరి జలాలలు వచ్చాయని తెలిపారు. అడ్డగూడూరు మండలానికి ఐటిఐ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నన్నుబోతు సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు కోట విద్యాసాగర్ రెడ్డి, ఇటికాల చిరంజీవి, పల్రేపాటి యుగేందర్, నిమ్మనగోటి జోజి, కొమ్ము సత్యనారాయణ, పాశం సత్యనారాయణ, కొమ్మిడి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జున సాగర్ డ్యాం ఎస్పీఎఫ్ ఎస్ఐగా రఘుబాబు

నాగార్జునసాగర్ 18 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ డ్యాం ఎస్పిఎఫ్ ఎస్ఐగా బూర రఘుబాబు పదవీ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం నాగార్జునసాగర్ ప్రధాన డ్యాం భద్రతా విభాగంలో ఇప్పటివరకు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్ బదిలీపై హైదరాబాద్ టిఎస్పీఎఫ్ అకాడమీకి వెళ్లారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రధాన డ్యాం భద్రత విభాగంలో ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన రఘుబాబు తెలంగాణ ఎస్పీఎఫ్ అకాడమీ నుంచి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐకు స్థానిక ఏఎస్ఐ పుల్లయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ రఘుబాబు మాట్లాడుతూ భద్రతా విభాగంలో నాగార్జునసాగర్ డ్యాంకు ఎస్ఐగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. విధులలో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నా వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు నూతన ఎస్ఐకు శుభాకాంక్షలు తెలిపారు.



## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### -అదనపు కలెక్టర్ బి ఎస్ లత

కోదాడ ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్‌ను పొందాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్, మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆర్డీవో సూర్యనారాయణ, పీఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి లతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి అనంతరం మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవకతవకలు జరిగిన, రైతుల నుండి ఫిర్యాదులు వచ్చిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాజిద్, మండల వ్యవసాయ అధికారి రజని, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్ రావు, కమతం వెంకటయ్య, సోమ పంగు పార్వతి, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, గోబ్రా, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, స్వామి నాయక్, వాల్యా, ఈర్ల నరసింహారెడ్డి, నవరత్నం రెడ్డి, హసన్ హాలీ, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణారెడ్డి, రవి నాయక్, రాజు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణాలకు స్థానిక కార్మికులకే అవకాశం కల్పించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు స్థానికంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకే అవకాశం కల్పించి వారికి ఉపాధి కల్పించాలని శుక్రవారం పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో గోరేటి రాములు అధ్యక్షతన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు హాజరై మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు వందలాది మంది ఉండగా, పక్క రాష్ట్రలైనా ఆంధ్ర, బీహార్, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుండి వలస కార్మికులు అధిక సంఖ్యలో చేరుకొని తక్కువ కూలికి పనిచేయడంతో స్థానికంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, దీనివలన కార్మికుల కుటుంబాలు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని, త్వరలో నిర్మించబోయే ప్రభుత్వ నిర్మాణాలకు స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 31న జరిగే ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండి.ఇమ్రాన్, సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పుట్ట రమేష్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి లక్ష్మయ్య, చొప్పరి సత్తయ్య, వల్దస్ నర్సింహా పాల్గొన్నారు.



## గురుకుల కళాశాలలోకి గాయపడి వచ్చిన నెమలి

నకిరేకల్ 18 ప్రభాతవార్త

నకిరేకల్ గురుకుల విద్యాలయంలోకి నేడు జాతీయ పక్షి నెమలి వచ్చింది. నెమలికి గాయాలు ఉండడంతో గమనించిన గురుకుల ప్రిన్సిపాల్ శోభరాణి లెక్చరర్ యాదగిరి అడవిశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. గాయపడిన నెమలికి చికిత్స చేసి అనంతరం అటువైపు ప్రాంతంలో వదిలిపెట్టామని అటవీ శాఖ అధికారి టెక్నికల్ అసిస్టెంట్ గిరిబాబు తెలిపారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళి

*త్రిపురారం,18అక్టోబర్,ప్రభాతవార్త:*

ప్రస్తుతం వర్షాకాలం సీజన్‌లో పండించిన సన్నరకం ధాన్యం కొనుగోలు నిమిత్తం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.మురళి అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాగడప ,బడాయిగడ్డ కేంద్రాలను శుక్రవారం డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, మండల వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని త్రిపురారం,బాబుసాపేట ,పెద్దదేవులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు , ప్రభుత్వ నిబంధనలు పాటించి రైతులు ఆయా కొనుగోలు కేంద్రాలకు ధన్యాన్ని తరలించి మద్దతు ధరతోపాటు ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్‌ను పొందాలన్నారు. నిర్వాహకులు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని,వారి సమస్యల పరిష్కారం కొరకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఈవో కె.నర్సయ్య, ఏఈవో నాగరాజు, పెట్టల నరసింహ,తదితరులు ఉన్నారు.



# నాణ్యత ప్రమాణాలను పాటించి మద్దతు ధర పొందాలి

### -74 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోలు చేసేందుకు 74 కేంద్రాలను ఏర్పాటు చేశామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌నారాయణ్‌అమిత్ అన్నారు. శుక్రవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూరైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వం ప్రకటించినమద్దతు ధర పొందాలన్నారు. 34 ఫాక్స్,41 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. తొలిసారిగాసన్నరకం ధాన్యం కొనుగోలు చేసేందుకు 51 కేంద్రాలు, సాధారణ రకం(దొడ్డురకం) ధాన్యం కొనుగోలు చేసేందుకు 23 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులు తొందరపడి తమధాన్యాన్ని విక్రయించరాదని, ధాన్యాన్ని మంచి ధరకు విక్రయించాలన్నారు. (గ్రేడ్-ఏ రకం) సన్నదాన్యానికి క్వింటాకు రూ.2,320తో పాట ప్రోత్సాహకంగా క్వింటాకు రూ.500 బోనస్ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యాన్ని అమ్మకానికితెచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. రైతులు తప్పని సరిగా పట్టాపాస్‌బుక్, అధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌తదితర ధ్రువీకరణ పత్రాలను కేంద్రాల్లో సమర్పించాలన్నారు. ఇతర రాష్ట్రాల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రాకుండావాడపల్లి, నాగార్జునసాగర్ వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఏఓ శ్రీనివాస్‌శర్మలున్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తా: ఎఈ రవీందర్‌రెడ్డి

*మిర్యాలగూడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన నాణ్యమైన, మెరుగైన సేవలను అందరి సహకారంతో అందిస్తానని మిర్యాలగూడ టౌన్-2 ఎఈ(అపరేషన్) నాగిళ్ల రవీందర్‌రెడ్డి తెలిపారు.విద్యుత్ ఉద్యోగుల సాధారణ బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకు ఇక్కడ ఎఇగా పనిచేసిన వెంకటేశ్వర్లు నల్లగొండకు బదిలీపై వెళ్లగా అయన స్థానంలో త్రిపురారం ఎఈగా పనిచేస్తున్న రవీందర్‌రెడ్డి శుక్రవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ వినియోగదారులకు సేవలందిస్తానన్నారు.అనంతరం సిబ్బంది అయనకు మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎఇలు ఎం.వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, దైద శ్రీకాంత్, బాలు, శ్రీనివాస్‌రెడ్డి, అమర్‌సింగ్ ,ఉదయ్‌కుమార్, సబ్‌ఇంజనీర్లు కె. సీతారామారావు, కృష్ణారెడ్డి,జెఏఓ విజయ్‌కుమార్, 327 రీజియన్ అధ్యక్షులు అమర్‌సమార్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అంజనేయులు, మాజీ డివిజన్ సెక్రటరీ రాజేష్‌రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అర్హులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

*మిర్యాలగూడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

అర్హులైన ఉపాధ్యాయులంతా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలని పిఆర్టీయూ జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫణికుమార్ అన్నారు. శుక్రవారం ట్రైబల్, సోషల్‌వెల్ఫేర్‌గురుకులాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంపై ప్రచారం చేసి మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం సంఘం రాజీలేని పోరాటంచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అర్బన్‌శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మునగాల రామిరెడ్డి, అనుముల సైదిరెడ్డి, రాష్ట్ర బాధ్యులు ధర్మానాయక్, గోపినాయక్,యాదగిరిరెడ్డి, దస్తగిరి, గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, రమణాచారి, నాగలత, సత్తయ్య, జిల్లా, మండల బాధ్యులు హబీబా, శ్రీనివాస్, వినోద, పద్మశ్రీ, శ్రీదేవి, అనిత, జ్యోతి,కృష్ణనాయక్, కృషయ్య, అంజయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎల్‌అర్‌ఎస్ దరఖాస్తులు అన్లైన్‌లో చేసుకోవాలి

### -మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ

*మిర్యాలగూడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండల పరిధిలో అనధికారిక లే అవుట్లలో ప్లాట్లు కొని ఎల్‌అర్‌ఎస్‌కి దరఖాస్తు చేసు కున్న వారు ఫీజు చెల్లింపుకుఅన్లైన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ కోరారు. శుక్రవారం అయన మాట్లాడుతూ ప్లాట్లు కలిగి ఉన్న యాజమాన్యంసేల్‌డీడ్, లే అవుట్ ప్లాన్, లెటెస్ట్ ఈసీలు తీసుకొని తమ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు. డాక్యుమెంట్స్ అన్ని అన్లైన్‌లో సమర్పించిఫీజు మొత్తం తెలుసుకోవాలన్నారు. ఎల్‌అర్‌ఎస్ చేయించుకున్న ప్లాట్లకు నిర్మాణ అనుమతులు సులభంగా లభించడంతో పాటు క్రయ విక్రయాలుసులభంగా పూర్తి చేసుకోవచ్చన్నారు. అదివారం కూడా ఎల్‌అర్‌ఎస్ ప్రాసెస్ చేయుటకు అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# వైభవంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

*మేళ్లచెరువు అక్టోబర్ 18 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో దుర్గాదేవి అమ్మవారికి, పార్వతి దేవి, మహాలక్ష్మి దేవి, రాధా దేవి, సీతాదేవి అమ్మవార్లకు శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు,దైవ నామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామ చంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ నూతన ఏఈగా బాలునాయక్

*త్రిపురారం,18అక్టోబర్,ప్రభాతవార్త:*



త్రిపురారం మండల విద్యుత్ నూతన ఏఈగా అడోవత్ బాలు నాయక్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలుస్వీకరించారు.విద్యుత్ ఉద్యోగుల సాధారణ బదిలీల్లో భాగంగా ప్రస్తుతం ఇక్కడ పని చేసిన ఏఈ నాగేళ్ల రవీందర్‌రెడ్డి మిర్యాలగూడ 2 టౌన్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో హాలియా ఏఈగా పని చేస్తున్న బాలునాయక్ త్రిపురారం ఏఈగా (ఆపరేషన్) బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలందిస్తామన్నారు.

# నేడు మండలానికి ఎమ్మెల్యే జయవీర్ రాక

*త్రిపురారం,18అక్టోబర్,ప్రభాతవార్త:*



కళ్యాణలక్ష్మి,షాధిముబారక్ చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఈనెల 19వ తేదీ శనివారం మండలానికి స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఆయా పథకాల్లో లబ్ధిపొందిన లబ్ధిదారులు ఉదయం 11 గంటలకు స్థానిక రైతు వేదికలో నిర్వహించే కార్యక్రమానికి హాజరై తమ చెక్కులను పొందాలన్నారు.

# పిడుగుపాటుతో అస్తినష్టం..15 ఇండ్లు పాక్షికంగా నష్టం

*మిర్యాలగూడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని 27వ వార్డు శాంతినగర్‌లో శుక్రవారం సాయంత్రం బోల లక్ష్మినారాయణ ఇంటిపై పిడుగు పడింది.దీని ప్రభావంతోఇంట్లో ఉన్న ఎలక్ట్రికల్ సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. ఇళ్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనతో అస్థి నష్టం తీవ్రంగా జరిగిది. అంతే కాక, చట్టుప్రక్కల ఉన్న 15 ఇళ్లలో ఎలక్ట్రికల్ ఉపకరణాలు , టీవిలు, ఫ్రిజ్లు, కూలర్లు అన్ని కాలిపోయాయి. నష్టపోయిన వారిని ప్రభుత్వం అదుకోవాలనికౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్ కోరారు. అధికారులు ఈ నష్టాన్ని అంచనా వేసి పిడుగుపాటుతో జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించాలని కోరారు.

# రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### సన్నాలకు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది

### ..పిఏసిఎస్ చైర్మన్

*నూతనకల్,18అక్టోబర్,ప్రభాతవార్త:*

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.సన్నాల వడ్లకు ఒక క్వింట4ఆకు 500 రూపాయలు అదనంగా బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తీగల గిరిధర్‌రెడ్డి, పన్నాల రామ మల్లారెడ్డి,చురుకంటి చంద్రారెడ్డి, బొడ్డుపెల్లి అంజయ్య,



కృష్ణా నాయక్,ప్రశాంత్,యాదగిరి, ఎమ్మార్వో శ్రీనివాస్‌రావు, ఎంపిడివో సునీత, ఐకెపి సిబ్బంది, అధికారులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట :*



రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని రాయినిగూడెం 11వ వార్డులో ఐకేపీ 1,2 కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర ఎ గ్రేడ్ 2320, బి గ్రేడ్ 2300లు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, తహశీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, కౌన్సిలర్ గంగాభవాని వీరమల్లు యాదవ్, నాయకులు వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, రాంలింగం, వాసుదేవ రెడ్డి, వీరారెడ్డి, జగదీష్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, సత్తిరెడ్డి, ఐకేపీ అధికారులు శ్వేత, సువర్ణ, ఐకేపీ కమిటీ సభ్యులు వినోద, లక్ష్మి, శిరీష, సునీత, గౌతమి, ఫనిమా, ధనలక్ష్మి, మంగమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో డిటిఎఫ్ ముందంజ

### జిల్లా అధ్యక్షుడు లింగయ్య

*మోతె,18అక్టోబర్,ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో డిటిఎఫ్ ముందంజలో ఉంటుందని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాల లింగయ్య అన్నారు.మోతె మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వృత్తి నిబద్ధత,సామాజిక బాధ్యతతో నిజాయతీగా పని చేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం డిటిఎఫ్ అన్నారు.పెండింగ్‌లో ఉన్న 5డిఏలను వెంటనే చెల్లించాలని, 317 జివో ద్వారా బదిలీ పొందిన ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని,పెండింగ్ బిల్లులన్నింటిని వెంటనే చెల్లించాలన్నారు.జిల్లాలో సర్వీస్ పర్సన్‌ల నియామకానికి నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి



బొల్లెద్దు వెంకటేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు చెరుకు సింహాద్రి, కె.వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు అనంతుల వెంకన్న, సభ్యులు రాచకొండ నాగయ్య,ముల్కలపల్లి జానయ్యచారి, రాంబాబు పాల్గొన్నారు.

## ఓటు నమోదుపై అవగాహన

*గరిడేపల్లి,అక్టోబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శుక్రవారం ఎమ్మెల్సీ ఓటుపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల కమిటి ఓటు నమోదుపై అవగాహన కల్పించింది. మండలంలోని పొనుగోడు,గడ్డిపల్లి, రాయినిగూడెం,వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు గడ్డిపల్లిలోని ఆదర్శ పాఠశాల,గరిడేపల్లిలోని కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పాఠశాలలో ఇటివల డిఎస్సీలో ఎంపికై ఉద్యోగం పొందిన నూతన ఉపాధ్యాయులకు సంఘం నాయకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రేఖ నర్సయ్య, రవీందర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

*మఠంపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులు బలహీన పడితే దేశానికి నష్టం

### - జూలకంటి రంగారెడ్డి, మాజీ శాసన సభ్యులు

*మఠంపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త*

దేశంలో కమ్యూనిస్టులు బలహీన పడితే దేశానికి నష్టమని మాజీ శాసన సభ్యుడు, సిపిఎం రాష్ట్ర కార ్యదర్శి వర్గ సభ ్యలు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని భీమ్లా తండాలో ఆ పార్టీ మండల 8వ సభలో పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర పోరాట కాలంలో దేశ సమగ్రత కోసం, సార్వభౌమాధికారం కోసం సాగిన పోరాటంలో కమ్యూనిస్టులు ముందున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పార్టీలు ముందుండి నిలదీసు ్తనాయ న్నారు. దేశంలో మోడీ పాలనలో మతతత్వం రాజ్యమేలుతుందన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని, వీటన్నింటికీ వ్యతిరేకంగా కమూ ్యనిస్టులే పోరాటం చేస్తున్నారన్నారు. మోడీ పాలనలో దేశ సంపదను మొత్తం కార్పొరేట్ శక్తులకు హోల్ సేల్‌గా అమ్మేస్తున్నారని, నిత్యావసర వస్తువులపై ధరలు హద్దు అదుపు లేకుండా పెంచుతున్నారని, లక్షల కోట్ల అప్పులు చేస్తు ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారన్నారు. రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చటా ్టలను తీసుకు వచ్చి రైతులను, కార్మికుల నడ్డి విరుస్తున్నారన్నారు. ఒకే ఎన్నిక, ఒకే భాష, ఒకే మతం ఉండాలని, ఆర్‌ఎస్‌ఎస్ మత ఎజెండాను అమలు చేస్తూ దేశ ప్రజల ఐక్యతను విచ్చిన ్నంచేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను జాప్యం చేయకుండా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగన్‌మోహ న్‌రెడ్డి, నాగారపు పాండు, పారేపల్లి శేఖర్‌రావు, భూక్య పాండునాయక్, అనంత ప్రకాష్, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, మాలోతు బాలునాయక్,.తిరపతయ్య, రన్‌మియా, హార్యనాయక్, రాము, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారపు పూజలు

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

విఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకములు నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరింపజేసి అమ్మ సన్నిధిలోగల శ్రీ చక్రమునకు ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించారు. మహిళలచే ఉద్యాపన వ్రతం ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. 18 రకాల హారతులతో అమ్మవారిని కీర్తిస్తు పాటలు పాడారు. సాయంత్రం వేళ అమ్మవారికి పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, పబ్బా ప్రకాశరావు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, బ్రాహ్మండ్లపల్లి దేవి దత్తు, నామిరెడ్డి పాపిరెడ్డి, సోమా శ్రీశైలం, దేవరశెట్టి సోమయ్య, యామ వెంకటేశ్వర్లు బ్రాహ్మండ్లపల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్యకళ, పాటి వనజ, గుండా సువర్ణ, కొల్లూరు రత్నమాల, కంచర్ల లీల, నూకా రవి శంకర్, బ్రాహ్మండ్లపల్లి శివప్రసాద్ దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, దరూరి కృష్ణమాచార్యులు దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి - తహసిల్దార్ కవిత

*గరిడేపల్లి,అక్టోబర్ 18 ప్రభాతవార్త*



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని గరిడ ేపల్లి తహసిల్దార్ బండ కవిత కోరారు. మండలంలోని గడ్డిపల్లి రైతు సప ాకారసంఘం ఆధ్వర్యంలో ఏరా ్పటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యాన్ని అమ్ముకుని ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రియతమకుమార్, సహకారసంఘం ఛైర్మన్ ఘంటా సుధాకర్‌రెడ్డి, సిఇవో బచ్చు సైదులు,అసిస్టెంట్ రిజిస్టర్ కమల, వైస్ ఛైర్మన్ శానం వీరభద్రయ్య, డైరక్టర్లు సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నుండి అమరావతికి రియల్ ఎస్టేట్ తరలేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పథకం

**-గద్దెనెక్కి 10 నెలలు కావస్తున్నా అమలుకాని ఎన్నికల మెనిఫెస్టో**

**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, టెస్కాబ్ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి**

*రాజాపేట, అక్టోబర్ 18 (ప్రభాతవార్త) :*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నాఎన్నికల మెనిఫెస్టో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ రైతలను మోసం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి విమర్శించారు.రాజాపేట మాజీ జడ్పీటీసీ సభ్యులు చామకూర గోపాల్‌గౌడ్ కూతురి నిశ్చితార్థ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలపై, రైతులపై, మహిలలపై కపట ప్రేమలు చూపుతూ ఎన్నికల హామీలు నెరవేర్చకుండా పది నెలలపాటు సమయాన్ని వృధా చేశాడని రేవంత్‌రెడ్డిని విమర్శించారు. హైడ్రా పేరుతో అరాచకం చేస్తున్నారని మండిపడ్డారు. బతుకమ్మ చీరల పంపిణీ, ఆడపడుచు వివాహానికి తులం బంగారం, పెన్షన్ పెంపు, రుణమాఫీ, గ్యాస్ సబ్సిడి, రైతుబంధు లాంటి పథకాలు ఏవి అమలు కావడం లేదన్నారు. 22 లక్షల మంది రైతులకు 16 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయకుండా కుంటి సాకులు చెబుతూ రైతులను నిండి ముంచాడని సిఎం రేవంత్‌రెడ్డిపై ఘాటుగా విమర్శించారు. ప్రజల పాలన కాదని, ప్రజా వంచన పాలన అని మహేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు అయిందని అందుకు



రేవంత్‌రెడ్డి విధానాలే కారణమన్నారు. తన గురువు చంద్రబాబు నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్న ఏపీలోని అమరావతికి రియల్ ఎస్టేట్ వ్యాపారం తరలిపోయే విధంగా రేవంత్‌రెడ్డి విధానాలు ఉన్నాయన్నారు. పది నెలల కాలంలోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈసడించుకున్నారని, గతంలో ఏ ప్రభుత్వంపై కూడా ప్రజల నుండి వ్యతిరేకత రాలేదని గొంగడి మహేందర్‌రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ,రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద ఈరేశం, పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి,మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాం, రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్‌గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, మండల పార్టీ జనరల్ సెక్రటరీ బోగ హరినాథ్, గుంటి కృష్ణ, నరసింహులు, పల్లె నర్సింలు, నర్సిరెడ్డి, నరేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

*ఆలేరు (ప్రభాతవార్త):*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి ఆలేరు శాఖ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న 7,500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో విద్యార్థులతో మానవహారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎబివిపి నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రము వచ్చి 10 సంవత్సరాలు పూర్తి కావస్తున్న విద్యార్థి జీవితాలు అన్ని నిర్వీర్యం అయిపోతా ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థులను నిరుద్యోగులను పట్టించుకోకుండా విద్యార్థులకు అన్యాయం చేసిన కారణంగా కొత్త ప్రభుత్వాన్ని(రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని) ఎన్నుకుంటే ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా విద్యార్థులకు స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్‌ల మీద ఫీజు నెంబర్స్ మెంట్ మీద చదువుకుంటుంటే ఈ రాష్ట్ర



ప్రభుత్వం మాత్రం విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ అందజేయడంలో వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎబీవీపీ నగర కార్యదర్శి దీపక్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికిరణ్, హరీష్, రవితేజ, నగర సంయుక్త కార్యదర్శి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# శామీర్పేట ప్రాజెక్టుపై ఉసెత్తని రాష్ట్ర ప్రభుత్వం

**-సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

*ప్రభాతవార్త బొమ్మలరామారం:*

అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం షామీర్పేట్ ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో జరిగిన సీపీఎం పార్టీ బొమ్మలరామారం మండల 8వ మహాసభ సల్లూరు కుమార్, బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. షామీర్పేట్ ప్రాజెక్టు ద్వారా బొమ్మలరామారం మండలంలో 10 గ్రామాలకు సాగునీరు, త్రాగునీరు వస్తుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఉన్న సాగు త్రాగునీరుకు ఉపయోగపడే ప్రాజెక్టుల వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలను సమీకరించి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 9 మందితో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.



నూతన మండల కార్యదర్శిగా ర్యకల శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా గోల్కొండ బ్రహ్మాచారి, సల్లూరి కుమారు, సాయికుమార్, సాయిలు, రవి, వెంకటేశం, పున్నమ్మ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, యాదయ్య, కేంసారం బిక్షపతి, మైలారం లక్ష్మయ్య, కేంసాహారం సామి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజు కొనసాగుతున్న గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ

*తుర్కపల్లి (ప్రభాతవార్త):*

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగరీథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు మూడవరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపరిండెంట్ ఇంజనీర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు శుక్రవారం ఎలక్ట్రికల్స్, సింగిల్ ఫేస్, త్రి ఫేస్, మోటర్ల రిపేర్లు, ప్యానెల్ బోర్డు గురించి శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏఈఈ అనంతరెడ్డి, మిషన్ భగీరథ హెల్పర్స్ కనక శ్రీనివాస్, కొండం నరసింహులు, సున్నాయిల సత్తయ్య, చిలుక, అంజయ్య, మండలంలోని అన్ని గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి వార్త

# నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగడి సునీత

*రాజాపేట, అక్టోబర్ 18 (ప్రభాతవార్త) :*



రాజాపేట మాజీ జడ్పీటీసీ చామకూర గోపాల్ రెడ్డి కుమార్తె (భావన - అజయ్‌గౌడ్) నిశ్చితార్థ వేడుక శుక్రవారం రాజాపేటలోని మీనాక్షి ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ వేడుకలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పాల్గొని కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్,ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీద వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామ పంచాయతీ సిబ్బంది ఆర్థిక సాయం

*రాజాపేట, అక్టోబర్ 18 (ప్రభాతవార్త) :*



గ్రామ పంచాయతీ సిబ్బంది ఆర్థిక సాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మెరుగు శ్రీనివాస్ మృతి చెందగా గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి రూ.13,400లు అందజేశారు. శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది దాతృత్వం పట్ల పద్మశాలి 3వ వాడ అధ్యక్షులు పెంట రమేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

*ఆలేరు (ప్రభాతవార్త):*

మండలంలోని ప్రతీ రైతు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి చైతన్య అన్నారు. గురువారం బహదూర్ పేట, తూర్పు గూడెం, కొలనుపాక గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం గ్రామాలలో నెలరోజుల పాటు జరుగుతుందన్నారు. రైతులు తమ పశువులకు విధిగా టీకాలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ రెడ్డి, విఎల్ఓ శ్రీనివాస్, సిబ్బంది వరలక్ష్మి, నర్సింహా, స్వామి, సుధాకర్, శ్రవణ్, శ్రీకాంత్, రైతులు పిలిఫ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## శిదిలావస్థకు చేరిన సివిల్ సప్లయ్ గోదాంను పునర్ నిర్మించాలని మంత్రి ఉత్తమ్‌కు వినతి

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని శిధిలావస్థకు చేరిన సివిల్ సప్లయ్ గోదాంను తొలగించి ఆ స్థానంలో నూతన గోదాంను పునర్ నిర్మించాలని శుక్రవారం హుజూర్‌నగర్‌సివిల్ సప్లయ్ గోదాం- బి కు సంబంధించిన హమాలీ కార్మికులు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే నూతన గోదాం ఏర్పాటు చేస్తామని అలాగే హమాలీ కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుసు ్తదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఆయనహమాలీ కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి చింతకాయల రాము, యూనియన్ అధ్యక్షులు తోట లక్ష్మయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, ఎల్లయ ్య తదితరులు పాల్గొన్నారు.



## పాశం నర్సయ్య మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు

**- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 18 ప్రభాతవార్త

సీనియర్ కార్మిక నాయకుడు, మాజీ ఎంపిటిసి పాశం నర్సయ్య మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శు క్రవారం అనారోగ్యంతో మృతి చెందిన పాశం నర్సయ్య పార్థీవదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొని మాట్లాడుతూ నమ్ముకున్న కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని చివరి వరకు అనుసరించి అసువులు బాసిన నర్సయ్య ఎంతో మంది భావితరాల కమ్యూని స్ట్ నాయకులకు ఆదర్శ ప్రాయమన్నారు. పార్టీ తరపున ఎంపిటిసిగా పని చేసిన సమయంలో పట్టణ ప్రజలకు ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు అందించేందుకు కృషి చేయడంతో పాటు అంతర్గత రహదారులను నిర్మించేందుకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, పల్లె వెంకటరెడ్డి, కందగట్ల అనంత ప్రకాష్, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, నాగారపు పాండు, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, తుమ్మకొమ్మ యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, యరగాని నాగన ్నగౌడ్, తన్నీరు మల్లికారు ్జన్, జక్కుల వెంకయ్య, గొట్టె వెంకటరామయ్య, జక్కుల నాగేశ్వరరావు, జాల గురవయ్య, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మేళ్లచెరువు ముక్కంటి, జంజిరాల సైదులు, ఎలక సోమయ్యగౌడ్, తంగెళ్ల గోపరాజు, ఇందిరాల త్రివేణి, లక్ష్మి, మదూరి నర్సింహాచారి, కాసాని వీరస్వామి, జక్కుల మల్లయ్య, సైదులు, చీకూరి తిరపయ్య, వెంకటయ ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన మద్దతు ధర

**- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**

**- ఆర్డీవో శ్రీనివాసులు**

**- పిఏసిఏ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 18 ప్రభాతవార్త

ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యానికి నాణ్యమైన మద్దతు ధర రైతులకు లభిస్తుందని ఆర్డీవో వి.శ్రీనివాసులు అన్నారు.శుక్రవారం హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరిని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని లబ్ధి పొందాలని, ద ళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతులు పండించిన ధాన్యంకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో గ్రేడ్ ఏ 1 ధాన్యానికి రూ.2,320లు, సాధారణ ధాన్యానికి రూ.2,300లు మద్దతు ధరతోపాటు సన్న వడ్లకు రూ.500లు బోనస్‌ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో పిఏసిఎస్ చైర్మ న్ జక్కుల నరేందర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి శ్రీధర్, తహసిల్దార్ నాగేందర్, సివిల్ సప్లయ్ డిటి రాజశేఖర్, సిఈవో పులిచింతల వెంకటరెడ్డి, సొసైటి డైరెక్టర్లు దేవరం మల్లీశ్వరి, రాయల వెంకటేశ్వర్లు, గొలుసు శ్రీనివాస్, లచ్చీరాంనాయక్, కౌన్సిలర్లు జక్కు ల వీరయ్య, జక్కుల శంభయ ్య, నాయకులు జక్కుల మల్లయ ్య, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల**

నేరేడుచర్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఈనెల 28న హైద్రాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరగనున్న బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ ్య క్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. శుక్రవారం నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజా భవన్‌లో బిసి హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్య క్షుడు దంతాల రాంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీనుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్‌ను గత ప్రభుత ్వం 25 శాతానికి కుదించిందని, ప్రస్తుత ప్రభుత్వం కులగణన చేపడతామని ప్రకటించడం హర్షణీయమన్నారు. కులగణన చేపట్టి సాధ్యమైనంత తొందరలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని రానున్న బిసిల జనాభా శాతం ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్‌లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న బిసిలకు ముందుగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి రూ.50 వేల కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని ఈ సదస్సు నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ సదస్సుకు సిపిఐరాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, మాజీ రాజ ్యసభ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, బిసి నేత నక్క బాల మల్లేష్ యాదవ్, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్ రాములు హాజరవుతున్నారని 28వ తేది 10గం.లకు జరగబోయే సమావేశం విజయవంతం చేయాలని కోరారు.



# హుజూర్ నగర్ వార్త

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాల్లో పీఆర్‌టియు ముందంజ

**- పిఆర్‌టియు మండల అధ్యక్షుడు యడవెల్లి**

నేరేడుచర్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాల్లో పీఆర్‌టియు సంఘం ముందంజలో ఉంటుందని పిఆర్‌టియు నేరేడుచర్ల మండలశాఖ అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని మహాత్మ జ్యోతి బాపూలే బాలుర గురుకుల పాఠశాలలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు అవగాహన సమావేశంలో మాటా ్లడారు. పిఆర్‌టియు సంఘం రాష్ట్రంలో అతిపెద్ద సంఘంగా పని చేసు ్తందన్నారు. గురుకులపాఠశాలలో ఉపాధ్యాయులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడంలో కృషి చేస్తుందన్నారు. త ్వరలో జరగబోయే ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికలలో పిఆర్‌టియు అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికు సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్ట శ్రీనివాసరెడ్డి, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, మాజీ మండలశాఖ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, గురుకుల ఉపాధ్యాయులు సోమయ్య, ఉమాదేవి, ఓంప్రకాష్, జగదీష్, రవి, వెంకన్నలు పాల్గొన్నారు.

## ఈనెల 22న సిపిఎం పార్టీ పట్టణ మహాసభ

నేరేడుచర్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఈనెల 22న నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో సిపిఎం పార్టీ పట్టణ మహాసభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి



కొదమగుండ్ల నగేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక అరిబండి భవన్‌లో నిర్వహించిన పట్టణ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, రానున్న కాలంలో పార్ట ీ అభివృద్ధి కోసం, భవిష్యత్ ఉద ్యమం నిర్మాణం కోసం నిర్ణయాలు చేయాలని, పార్టీ నిర్మాణ కర్తవ్యాలను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సీనియర్ నాయకులు కుంకు తిరపతయ ్య, నీలా రామ్మూర్తి, ఎస్‌కె.ఆఫీజ్, గుర్రం ధనమూర్తి, కృష్ణవేణి, శ్రీనివాసరావు, శ్రీను, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు నైమిశారణ్య పీఠాధిపతి మేళ్లచెరువు రాక

మేళ్లచెరువు అక్టోబర్ 18 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శు క్రవారం జరిగిన సమావేశంలో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డిలు మాట్లాడుతూ నైమిశారణ్య పీఠాధిపతి బాల బ్రహ్మానంద సరస్వతి స్వామిజీ మేళ్లచెరువు శ్రీస్వయంభు శివలి ంగమును దర్శించుకునేందుకు శనివారం వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం 4గం.లకు ఆలయ ప్రాంగణంలో శ్రీశివలీలా విలాసం, పురాణ విజా ్ఞనం, ప్రవచనంకార్యక్రమాలు ఉంటాయని, భక్తులంతా పాల్గొని స్వామివారి ఆశీర్వచనం, అనుగ్రహం పొందాలని కోరారు. ఈ సమావేశంలో శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశ ర్మ, చాగంరెడ్డి శంభిరెడ్డి, ఓరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# హమాలీ ఖరీదుదారుల తగాదాలతో నిలిచిపోయిన మార్కెట్ వద్ద కొనుగోలు

తిరుమలగిరి 18 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో గత మూడు రోజులుగా మార్కెట్‌లో మార్కెట్‌లోని వడ్ల కొనుగోలు నిలిచిపోయింది. వీటి కారణాలు హమాలీలు మరియు ఖరీదుదారుల మధ్య గొడవతో మార్కెట్‌లో వడ్ల కొనుగోలు నిలిచిపోయాయి. వీటిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య ఇప్పటికి పరిష్కారం కాలేదు. వీటికి కారణాలు ఏమిటంటే తిరుమలగిరి మార్కెట్ యార్డులో ఖరీదు చేసే ఖరీదుదారులు గన్ని బస్తాలు కాకుండా సిల్క్ బస్తాలు ఇస్తామని చెప్పడంతో హమాలీలు సిల్క్ బస్తాలో మేము పనిచేయలేమని గన్ని బస్తాలు అయితే పనిచేస్తామని చెప్పడంతో మూడు రోజుల నుండి ధాన్యం కొనుగోలు నిలిచిపోయింది. వీటిని పరిష్కరించడానికి మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ శతవిధాల ప్రయత్నం చేసినప్పటికి సమస్య కొలిక్కి రాలేదు. దీనికి ఖరీదుదారులు ఏ మాత్రం తగ్గకపోవడంతో హమాలీలు కూడా తగ్గే పరిస్థితి కనబడకుండా పోయింది. హమాలీలకు సిల్క్ బస్తాలో ఇబ్బందిగా ఉంటదని వాళ్లు ఒప్పుకోవడం లేదు. ఖరీదుదారులు గన్ని బస్తాలు మార్కెట్‌లో దొరకక ఇబ్బందులు ఎదురవుతుందని దొరికినప్పుడు గన్ని బస్తాలు ఇచ్చామని వీటిని అర్థం చేసుకొని సమస్యను కొలిక్కి తీసుకవచ్చి పరిష్కారం దిశగా వెళ్లాలని కోరినప్పటికి ఈ ఇరువురు ససేమిరా అంటున్నారు. గురువారం రాత్రి వరకు స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఇరువురితో మాట్లాడి సమస్యను పరిష్కారం దిశగా తీసుకవెళ్లినప్పటికి ఆ సమస్య అక్కడే ఆగిపోయింది.



తిరుమలగిరి మార్కెట్ రాష్ట్రంలోనే 365 రోజులలో సెలవు దినాలు తప్ప మిగతా రోజులలో ఎప్పుడైనా మార్కెట్ సెలవు లేకుండా నడిచేదని ఇలాంటి మార్కెట్‌ను నిర్వీర్యం చేయడం సమంజసం కాదని ఇదే కాకుండా ఈ మార్కెట్ భారతదేశంలోనే చెప్పుకోదగ్గ ఒక మార్కెట్ అని ఇలాంటి మార్కెట్ మూడు రోజులుగా ఖరీదు దడువాయిల వలన కొనుగోలు ఆగిపోవడం ఎంతవరకు సమంజసమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఇప్పటికే వరి చేను కోసి మార్కెట్ రావడానికి ఎదురుచూస్తున్నారని ఈ సమస్యను త్వరగా పరిష్కారం దిశగా చేసి ఇప్పటికైనా జిల్లా అధికారులు ఎమ్మెల్యే మంత్రులు స్పందించి ఇటు కార్మికులతో అటు ఖరీదుదారులతో చర్చించి మార్కెట్‌లో యధావిధిగా వడ్ల కొనుగోళ్లు జరిగేలా చూడాలని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.




## వెంకన్న కుటుంబానికి ఆర్థికసాయం

తిరుమలగిరి 18 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో గత తొమ్మిది రోజుల కిందట మొరిగాడుదుల నరసమ్మ అనారోగ్య కారణాల వల్ల మరణించడంతో ఇట్టి విషయాన్ని తెలుసుకొని ఆమె భర్త మొరిగాడుదుల వెంకన్నకు 5000 రూపాయలు మరియు 50 కేజీల బియ్యం వారి కుమార్తెలు మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం సతీష్‌గౌడ్ అందజేశారు. ఈ గ్రామంలోని నిరుపేదలకు సాయం చేయడానికి ముందుంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

.కంబాలపల్లి ఆనంద్

చింతపల్లి,18అక్టోబర్,(ప్రభాతవార్త):

స్థానిక సమస్యల పరిష్కారంతోపాటు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు.చింతపల్లి మండల కుర్మపల్లి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడి ప్రభుత్వం ప్రజలను మతం పేరుతో రెచ్చగొడుతూ పేదల సంపదను కార్పోరేట్లకు కట్టబెడుతుం దన్నారు.ఇండియా బ్లాక్ పేరిట ప్రతిపక్షాలు గత ఎన్నికల్లో కొంత మేర బిజెపి ప్రభావాన్ని తగ్గించాయని ,బిజెపి అనుసరిస్తున్న మతోన్మాదం తగ్గించేదిశగా గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తూ పోరాటాలు నిర్వహించా లన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా సర్వేలు,ప్రజాభిప్రాయం పేరిట కాలయాపన చేస్తుందని అన్నారు.రైతు భరోసా నిధులు మంజూరు




చేయలేదన్నారు.రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలలో ముందుండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.గ్రామ కార్యదర్శిగా పోలేజి బ్రహ్మచారి, చలిచీమల కోటేష్, సాయి, దండేకర్ ఈశ్వర్‌ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు, మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, రాజు, విటల్,లక్ష్మమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఐస్ సొసైటి చేయూత

మఠంపల్లి అక్టోబర్ 18 (ప్రభాతవార్త)



మండలకేంద్రానికి చెందిన పోతబత్తిని శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో వైద్యులు అతని కుడికాలు తొలగించారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న శ్రీనివాస్ గాయపడటంతో ఓపెన్ ఐస్ సొసైటి వారు శుక్రవారం అతన్ని కలిసి ఆరోగ్య వివరాలు తెలుసుకొని రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీనివాస్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్, డాక్టర్ భూక్య కృష్ణ నాయక్, సొసైటి సభ్యులు సులువ శ్రీను, మట్టపల్లి రవీందర్, షేక్ దస్తగిరి, షేక్ అబ్దుల్ మజీద్, భూక్య రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేష్ జన్మదిన వేడుకలు

ఆలేరు (ప్రభాతవార్త):

ఆలేరు మున్సిపల్ 7వ వార్డుకు చెందిన ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ జన్మదిన ఏడుకలు వైస్ చైర్మన్ నివాసంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, గడసంతల మధుసూదన్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## జన సురక్ష బీమా పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

భువనగిరి (ప్రభాతవార్త):

బీమా పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, ఈ నెల 15 నుంచి వచ్చే ఏడాది జనవరి 15 వరకు మూడ్నెళ్ల పాటు పీఎం జెజె బీమా, పీఎంఎస్‌బీమా పథ కాల ప్రచారం ప్రతి గ్రామ పం చాయతీల్లో చేపట్టాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే ఆదే శించారు. శుక్రవారం మినీ మీ టింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మా ట్లాడుతూ.. పీఎంఎస్బీవైలో ఏడాదికి రూ.20 ప్రీమియంతో ప్రమాద బీమా కవర్ అయ్యేలా 18-70 ఏళ్ల మధ్య వయస్సున్న వారు అర్హులన్నారు. పీఎంజేజేబీవైలో రూ.436 వార్షిక ప్రీమియంతో అన్ని రకాల మరణాలను కవర్ చేస్తుందన్నారు. 18-50 ఏళ్ల మధ్య వారు ఈ బీమా పొందవచ్చన్నారు. ఈ బీమా పథకాలను అన్ని బ్యాంకులు, తపాలా కార్యాలయాల నుంచి పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ కే.శివరామకృష్ణ, పశుసంవర్ధక శాఖ అధికారి వి.కృష్ణ,



## న్యాయమూర్తులకు ఘనంగా సన్మానం

భువనగిరి (ప్రభాతవార్త):



పదోన్నతి పొంది ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు సీనియర్ సివిల్ జడ్జిగా జగిత్యాల జిల్లా మెట్ పల్లికి బదిలీ అవుతున్న సందర్భంగా ఘనంగా సన్మానించారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శిగా బదిలీ అవుతున్నందున భువనగిరి బార్ అసోసియేషన్ ఘనంగా న్యాయమూర్తులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారిని సత్కరించి వారు జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.హరినాథ్, ఉపాధ్యక్షులు కె.జయ, కార్యదర్శి కృష్ణ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం భువనగిరి కోర్టు ఉద్యోగస్తులు కూడా న్యాయమూర్తులను ఘనంగా సత్కరించారు.

## సీపీఎం మండల కార్యదర్శిగా జహంగీర్ ఏకగ్రీవ ఎన్నిక

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండల సీపీఎం పార్టీ మండల కార్యదర్శిగా పోతరాజు జహంగీర్‌ను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ంగా ఎన్నికైన జహంగీర్ మా ట్లాడుతూ.. గ్రామంలో ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ప్రజలతో చర్చించి ఉద్యమాలు నిర్వహించ డంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజా సంఘాలను బలోపేతం చేసి ప్రజా పునాదిగా పెంచుకుంటామని అన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

త్రిపురారం,18అక్టోబర్,(ప్రభాతవార్త):

సమగ్ర శిశు మహిళాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ పర్యవేక్షకులు గోపిశెట్టి మల్లేశ్వరి తెలిపారు.పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీస్కూల్‌కు చిన్నారులను ఆకర్షించేందుకు ప్రత్యేకమైన ఆటవస్తువులతో పాటు కృత్యాధార బోధన చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నేతి శైలజ,గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు ,తదితరులు పాల్గొన్నారు.



# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంపు హౌస్ భూ నిర్వాసితులతో ఆర్డీవో సమావేశం

**- అపోహలు నమ్మవద్దు, రైతులకు న్యాయం చేస్తాం**

**- అభ్యంతరాలు ఉంటే తహసిల్దార్‌కు ఇవ్వండి**

**- మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం అందించాలి**

**- గతంలో వేసిన విధంగా పైపులైన్ వేసి పంట పొలాలను నాశనం చేయవద్దని ఆర్డీవోను కోరిన రైతులు**

*చింతలపాలెం అక్టోబర్ 18 ప్రభాతవార్త*



ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంపు హౌస్ భూ నిర్వాసితులతో ఆర్డీవో శ్రీనివాసులు శు క్రవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంపుహౌజ్ నిర్మాణానికి అవసరమయ్యే 68.28 ఎకరాలతోపాటు దానికి అనుబంధంగా ఉన్న సుమారు 20 ఎకరాల భూమిని కూడా భూసేకరణలో తీసుకోవాలని వెల్లటూరు రైతులు కోరారన్నారు. దానికి సంబందించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించామన్నారు. పైపులైన్‌వెంబడి రోడ్డు నిర్మిస్తారని రైతులు అపోహ పడుతున్నారని అలాంటి ఆలోచన లేదన్నారు. భూసేకరణలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తహసిల్దార్‌కు వినతిపత్రం ఇవ్వాలని కోరారు. సమావేశంలో రైతులు మార్కెట్ రేటు ప్రకారం ఎకరాకు రూ.40 లక్షలు తగ్గకుండా భూపరిహారం అందించాలని ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. కాగా రైతులు తమభూభాగం నుండి లిఫ్ట్ పైపులు వద్దని, గతంలోకూడా లిఫ్ట్ పైపుల వల్ల పంటలు దెబ్బతిన్నాయని నిరసన వ్యక్తం చేసి ఆర్డీవోకు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపిడివో భూపాల్‌రెడ్డి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం

**ఎస్సీ, ఎస్టీ, బీసి సంఘాల నాయకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది**

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ మధుబాబు**



**నల్లగొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయ నియమాకాలలో ఈ డబ్ల్యూ ఎస్ కోటా కింద ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, విషయంపై ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో మనువాదాన్ని అమలు చేయాలని కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేయడం తగదన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆలోచనను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ డబ్ల్యూఎస్ ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడాల్సిన నాయకులు మౌనంగా ఉండటం తగదన్నారు. నష్టం చేకూర్చే విషయాలని పక్కకు పెట్టి సాధ్యం కానీ ఎస్సీ వర్గీకరణ విషయాన్ని తెరపైకి తీసుకురావడం దళితుల్లో చిచ్చు పెట్టడమేఅన్నారు. ఇప్పటికైనా ఆ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

**నూతన కమిటీ ఏర్పాటు :**

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు అధ్యక్షతన నల్లగొండ జిల్లా కో చైర్మన్లు అద్దంకి రవీందర్, చింతపల్లి బాలకృష్ణ, సంద యాదగిరి, నామ చక్రవర్తి, అంగరాజు స్వర్ణలత, పేయ్యల గీత, రాష్ట్ర నాయకులు ఎన్నమల్ల అనిల్ ఆధ్వర్యంలో నల్లగొండ నియోజకవర్గ నూతన కమిటీని నియోజకవర్గ కో కన్వీనర్లుగా అన్నిమల్ల లింగస్వామి, నల్లగొండ మండల కన్వీనర్‌గా బోగరి రామకృష్ణ, కో కన్వీనర్‌గా నామ రాములు, కో కన్వీనర్లుగా నల్లగొండ పట్టణ కన్వీనర్‌గా ఎనమల్ల మహేష్, కో కన్వీనర్లుగా గండమల విగ్నేష్, సంద వరప్రసాద్, కట్ట సత్యం, బోగరి రవీందర్, కనగల మండల కన్వీనర్‌గా రోయ్య ప్రేమ్ సాగర్, కో కన్వీనర్లుగా కందుల గణేష్, అనిమల్ మహేష్, తిప్పర్తి మండల కన్వీనర్‌గా నామ రాంబాబు, పంగా రెక్క శ్రీను, జాగటి బాలు, బొల్లేదు పవన్, ను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు నల్లగొండ జిల్లా ప్రచార కార్యదర్శి అన్ని మల డిండి ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ ముడుసు బిక్షం, గుర్రంపాడు మండల అధ్యక్షుడు ముసుకు పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



రాష్ట్రంలో గురుకుల హాస్టల్‌లకు సొంత భవనాలు నిర్మించాలని, అద్దె భవనాలలో నడపడం వల్ల యజమానులు కిరాయి చెల్లించపోవడంతో హాస్టల్‌లను ఖాళీ చేయించి పిల్లలను బయటికి పంపంచి గేట్లకు తాళాలు వేసే పరిస్థితి ఏర్పడిందని దీని వలన చదువుకునే పిల్లల మనోభావాలు దెబ్బతింటున్నాయని కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా గత ఆరేళ్ళనుండి మెస్ చార్జీలు పెంచలేదని, పాత మెనూనే అమలవుతుందని, కాస్మొటిక్ చార్జీలను కూడా పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి రూ.2500 మెస్ చార్జీలను ఇవ్వాలని కోరారు. చాలీచాలని మెస్ చార్జీల కారణంగా కుల్లిపోయిన కూరగాయలు, పప్పులు, నాసిరకమైన నీళ్ళ చారు పిల్లలకు పెట్టడం వలన ఆరోగ్యం దెబ్బతిని ఆస్పత్రుల పాలవుతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో ఉంటే గురుకులాలో సొంత భవనాలు నిర్మించడంతో పాటు అన్ని సదుపాయాలను కల్పించి వారి భవిష్యత్తును తీర్చి దిద్దడానికి చొరవ తీసుకోవాలని కోరారు.

# పిలాయిపల్లి కాల్వ నీటితో చెరువులు నిండడం పట్ల హర్షం

*చిట్యాల రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ పరిధిలోని కోమటికుంట చెరువు ఇటీవల పిలాయిపల్లి కాల్వ ద్వారా వస్తున్న నీటితో నిండడం పట్ల సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక రైతులు, సీపీఎం నాయకులతో కలిసి వారు చెరువును శుక్రవారం సందర్శించి మాట్లాడారు. రైతులు, ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో పిలాయిపల్లి కాల్వ ద్వారా వచ్చే నీటితో మండలంలోని పలు గ్రామాల చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, రైతు సంఘం నాయకులు కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య రుంద్రారపు పార్వతమ్మ, వీరమళ్ళ చంద్రయ్య, బొడ్డు నర్సింహా, దేశపాక సైదులు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు

*దేవరకొండ,18అక్టోబర్,ప్రభాతవార్త:*



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ పట్టణంలోని పాత రామాలయం వీధిలో సభ్యత్వ నమోదు క్యార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్‌లు ఇంటింటింకి వెళ్లి సభ్యత్వ నమోదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి విశ్రాంతి లేకుండా భారతదేశ ప్రజలకోసం పని చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ ఉన్నారన్నారు. దేశాన్ని ఒక అగ్రగామిగా నిలబెట్టాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రధానమంత్రి మోడికి మద్దతుగా ప్రతి ఒక్క భారతీయుడు నిలవాలని, భారతీయ జనతాపార్టీకి మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేత

*చౌటుప్పల్, అక్టోబర్ 18 పభాతవార్త*



మనస్సు.. మేధస్సుల సమానమైన అభివృద్దే అసలు సిసలైన విద్యా అని విశ్రాంత మండల విద్యాధికారి ఎంఎస్.కృష్ణమూర్తి అన్నారు. చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1978-79 పదో తరగతి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 2023-24లో అత్యంత ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు అభినందనోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నె శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు అంటే బోధించేవాడు కాదు.. హెచ్చరిస్తూ తట్టి లేపేవాడు గురువు అన్నారు. విద్యార్థులు సైతం అంకిత భావంతో విద్యను అభ్యసించాలన్నారు. ఈ సందర్భంగా 2023-24లో 10వ తరగతిలో ప్రతిభ కనపర్చిన అత్యధిక మార్కులు సాధించిన ముత్యాల పల్లవి(10వ తరగతి)కి సిద్దార్థి పురస్కారం, కడమంచి మానసకి శ్రీ విద్యా పురస్కారంను, మఠం భవానీలకు పరస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల కమిటీ చైర్మన్ పాలకుర్ల సత్తమ్మ, పూర్వ విద్యార్థులు బడుగు శ్రీరాములు, అంబటి ప్రమీల, కళ్లెం అంజిరెడ్డి, చింతల కరుణాకర్‌రెడ్డి, కర్నాటి సత్యనారాయణ, బొబ్బిళ్ల వెంకటేశ్వరకుమార్, దొమ్మాటి యాదగిరిరెడ్డి, కొండ లక్ష్మణ్ తదితరులున్నారు.

# ఉపకులపతుల నియామకం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది. మొత్తం 9 విశ్వ విద్యాలయాలకు ఉపకులపతుల పేర్ల జాబితాను గవర్నర్ విడుదల చేశారు. మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య అల్తాఫ్ హుస్సేన్‌ను నియమించారు. అల్తాఫ్ హుస్సేన్ గతంలో జులై 2016 నుండి జూన్ 2019 వరకు ఎంజియుకు ఉపకులపతిగా వ్యవహరించి సేవలందించారు. ఆయన హయాంలోనే మొట్టమొదటి న్యాక్ అక్రిడేషన్‌కు నాయకత్వం వహించి “బి”గ్రేడ్ సాధనకు కృషి చేశారు. ఇంజనీరింగ్ కళాశాల, స్పోర్ట్స్ కాంప్లెక్స్, బాలుర బాలికల అదనపు హాస్టల్స్, ఎగ్జామ్ బ్రాంచి భవనాలకు శంకుస్థాపన చేసి అభివృద్ధికి తోడ్పడిన సుదీర్ఘ అనుభవం కలిగిన అల్తాఫ్ హుస్సేన్ నియామకం పట్ల అధికారులు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# మానసిక ఆందోళలను తొలగించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:

మానసిక, ఆందోళనలు ఒత్తిడిలు ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి సరైన సమయానికి చికిత్స అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మానసిక ఆరోగ్య మాసోత్సవంలో భాగంగా యాదాద్రి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల, ఎంఎల్హెచ్పీలకు మానసిక ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమం, ఎన్సీడీ రి ఓరియెంట్ను కార్యక్రమము జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ హనుమంతు కే.జెండాగే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాను అన్ని కార్యక్రమంలో ముందు నిలపాలని, మానసిక ఆందోళనలు ఒత్తిడీలు ఉన్న వ్యక్తులను గురించి వారికి సరియైన చికిత్స అందించేటట్లు చూడాలని, 14416 టోల్ ఫ్రీ నెంబర్ అందరికీ తెలిసేటట్టు మానసిక ఆందోళనలు ఉన్న వారికి సరైన సేవలు అందేటట్లు, హైపర్ టెన్షన్, డయాబెటిక్ పేషెంట్లను గుర్తించి నెలల వారీగా వారికి సరియైన మందులు అందేలా చూడాలని ఇన్స్టిట్యూషనల్ డెలివరీలు పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్.యశోద మాట్లాడుతూ.. వైద్యాధికారులు తమ పరిధిలోని మానసిక ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, వాళ్లకు వైద్య చికిత్స ఇప్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. అదేవిధంగా సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రీతి స్వరూప్ జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారని, వారిని సంప్రదించి చికిత్స ఇప్పించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డాక్టర్ ప్రీతీ స్వరూప్ మాట్లాడుతూ.. మానసిక రుగ్మతలను గుర్తించడానికి అనేక నైపుణ్యాలను సవివరంగా వివరించారు. అలాగే స్ట్రెస్ మేనేజ్మెంట్పై సమగ్రంగా వివరించారు. డాక్టర్ సత్యేంద్రనాథ్ డబ్ల్యుహెచ్ఓ కన్సల్టెంట్ మాట్లాడుతూ.. ఎన్సీడీ స్క్రీనింగ్, ఎన్సీడీ ఫాలో గురించి వివరంగా వివరించారు. అనంతరం అనీమియా ముక్త్ భరత్ అనే పోస్టర్ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్ ఎడీపీహెచ్ఓ, డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని, ఎన్ విబిడిసిపి డాక్టర్ సాయి శోభ, పీఓఎన్ సిడి డాక్టర్ సుమన్ కళ్యాణ్, డిపిసి మరియమ్మ, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**అక్టోబర్ 21 ఫ్లాగ్ డే (పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం) సందర్భంగా పోలీసు సంబంధిత అంశాలపై పలు కార్యక్రమాలు నిర్వహించనున్న జిల్లా పోలీసు, జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువకులు వారోత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

నల్గొండ జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో అమరులైన పోలీసుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 ఫ్లాగ్ డే (పోలీసు అమరవీరుల దినోత్సవం) అమరుల కుటుంబాల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని ఇందుకు జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 21 నుంచి 31 వరకు వారి త్యాగాలను స్మరించుకుంటూ పోలీసు సంబంధిత అంశాలపై కార్యక్రమాలు ఓపెన్ హౌస్, బ్లడ్ డోనేషన్, సైకిల్ ర్యాలీ, ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ, షార్ట్ ఫిల్మ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలలో ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

అక్టోబర్ 21, ఫ్లాగ్ డే (పోలీసు అమరవీరుల దినోత్సవం) :

ఈ నెల అక్టోబర్ 21న జిల్లా పోలీసు కార్యాలయం నందు అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పిస్తారు.

ఓపెన్ హౌస్ కార్యక్రమం :

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, యువకులకు పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, విధులు, అత్యవసర పరిస్థితుల్లో చేయవలసిన అంశాలపై పోలీసులు చేసిన ప్రతిభ తదితర అంశాలపై ఈ నెల 23న అవగాహన కల్పించడం. మండలాల వారీగా ప్రతి పోలీస్ స్టేషన్లో అవగాహన కల్పించడం జరుగుతుంది.

మెగా రక్తదాన కార్యక్రమం :

జిల్లా పోలీసులు మరియు ప్రజల సహకారంతో ఈ నెల 24న జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో భారీ ఎత్తున మెగా రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సైకిల్ ర్యాలీ : అమరవీరులను స్మరించకుంటూ జిల్లా పోలీసులు ఈ నెల 26న పట్టణంలో భారీ ఎత్తున సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపినిచ్చారు.

వ్యాసరచన పోటీలు : మొదటి విభాగం 12వ తరగతి వరకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అంశంపై రెండవ విభాగం డిగ్రీ పైబడి చదివిన వారికి తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశంపై (తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ) భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు.

షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు :

జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు మరియు వీడియోగ్రాఫర్లకు విడివిడిగా పోలీసు కీర్తి ప్రతిష్టలను పెంచిన అంశాలపై మూడు నిమిషాలకు తగ్గకుండా షార్ట్ ఫిలిం వీడియోలను రూపొందించాలని పోలీసులు విధి నిర్వహణలో చేసిన పనులు సంబంధించినవి రోడ్డు ప్రమాదాల నివారణపై సైబర్ నేరాలు కమ్యూనిటీ పోలిసింగ్ మూఢ నమ్మకాలు ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల స్పందన ప్రకృతి వైపరీత్యాలలో పోలీసులు చేసిన సేవలపై ఉత్తమ మొదటి మూడు ఫోటోలను మరియు మూడు వీడియోలను జిల్లా స్థాయిలో బహుమతిని ప్రధానం చేస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఈ ఫోటోలను మరియు వీడియోలను ఐటి కోర్ విభాగం సోషల్ మీడియా ఫోన్ నెంబర్ 8712670426కు ఈ నెల 25 తేది లోగా వ్యక్తిగత వివరాలతో సహా అందించాలని సూచించారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

నాగార్జునసాగర్ 18 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. నాగార్జునసాగర్ డ్యాం 6 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి నిల్వ 590 అడుగులు ఉంది. సాగర్ జలాశయానికి వచ్చే ఇన్ఫ్లో ఆధారంగా క్రస్ట్ గేట్లతో నీటి విడుదల చేపడుతామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. శ్రీశైలం జలాశయం ఒక గేటు ఎత్తి దిగువకు నీటి విడుదల చేశారు. శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్కు 93,439 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. సాగర్ డ్యాం ఆరు క్రస్ట్ గేట్లను ఎత్తి 48,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కుడి కాలువకు 6257, ఎడమ కాలువకు 6022, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 29,760 ఎస్ఎల్బిసి ప్రాజెక్టుకు 2400, లోలెవల్ కెనాల్కు 400 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దీంతో శ్రీశైలం జలాశయం 6 గేట్లు ఎత్తి నీరు విడుదల చేశారు. స్పిల్వేతో 1.68 లక్షల క్యూసెక్కుల విడుదల చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండగే

గుండాల ప్రభాతవార్త:

విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆదేశించారు. శుక్రవారం గుండాల మండలం పాచిల్ల గ్రామంలోని మోడల్ హై స్కూల్ను జిల్లా కలెక్టర్




స్కూల్లో చదువుతున్న బైపిసి, సిఈసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి, విద్యార్థులతో కలెక్టర్ ముఖముఖిగా ముచ్చటించారు. సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకొని పోటీతత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు హితవు పలికారు. మోడల్ స్కూల్లో చదువుకునే విద్యార్థుల యొక్క హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. ప్రతి విద్యార్థి ఈ సంవత్సరం మెరిట్ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలన్నారు. పాఠశాలలో ఏమి అయినా పెండింగ్ పనులు ఉంటే త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల తహసిల్దార్ జలకుమారి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట :

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ అన్నారు. శుక్రవారం పెన్పహాడ్ మండలం అనాజీపురంలో ఐకేపీ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సన్నరకం, దొడ్డురకం వడ్ల కొనుగోలు చేయుటకు విడివిడిగా కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. దొడ్డురకం వడ్లకి రూ. 2320, సన్నరకం వడ్లకు అదనంగా 50 భోనస్ కలిపి రూ. 2820 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు తాలు లేకుండా, తేమ శాతం 17 ఉండేలాగా చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు. అనాజీపురంలో సన్నరకం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరగా తహసీల్దార్ ఎంపీడిఓ, ఎఓ, ఎంపియం సమావేశం అయి సన్నరం వడ్లు కొనుగోలు కేంద్రానికి ఎక్కువగా వచ్చే విధంగా ఉంటే సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రతిపాదనలు పంపిచాలని సూచించారు. తదుపరి నాగులపాటి అన్నారంలో ఉన్న 5100 మెట్రిక్ టన్నుల ఎయంసి గోదాంని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి సన్న రకం వడ్లను నిల్వ చేయుటకి ఎయంసి గోదాంను ఉపయోగించాలని అధికారులకి సూచించారు. ప్రస్తుతం గోదాంలోని 3500 మెట్రిక్ టన్నుల వడ్లు నిల్వ గల రెండు షెడ్లను ప్రైవేట్ వ్యక్తులకి లీజ్కి ఇవ్వటం జరిగిందని అలాగే 1600 మెట్రిక్ టన్నుల ఒక షెడ్డు ఖాళీగా ఉందని అధికారులు కలెక్టర్కి తెలుపగా వెంటనే లీజ్ రద్దు చేసి మొత్తం 5100 మెట్రిక్ టన్నుల నిల్వ ఉండే మూడు షెడ్డులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యానికి మాత్రమే ఉపయోగించాలని కలెక్టర్ అధికారులకి సూచించారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయితీ కార్యదర్శి కి షోకాజ్ నోటీస్..

నాగులపాటి అన్నారం గ్రామ పంచాయతీలోని రికార్డులని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించగా టాక్స్ రిజిస్టర్ లేకపోవటంతో కలెక్టర్ కార్యదర్శిని అడగగా ఇంకా పన్నులు వసూలు చేయటం మొదలు పెట్టలేదని కార్యదర్శి చెప్పారు. అలాగే కార్యదర్శి గ్రామంలో పర్యవేక్షణ లేకపోవటాన్ని గమనించిన కలెక్టర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి కె. అశోక్కి షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యమ్రంలో డిఆర్డిఎ పిడి వివి అప్పారావు, తహసీల్దార్ లాల్ నాయక్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ఎంపియం అజయ్, ఐకెపీ సెంటర్ ఇంచార్జి అన్నా మేరీ, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.